12-1-61

ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003 ★ Regd: A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం. 15 4-00
(100 అం. 12 నెలలు „ 3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „ 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110011

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 103 :: సికిందరాబాద్, 12-1-1961 గురువారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

1962 ఎన్నికలకు ప్రదేశ్ కాంగ్రెసు సన్నాహాలు

ధన సేకరణకు, ప్రచారానికి రెండు ఉపసంఘాల ఏర్పాటు

కాంగ్రెసు వజ్రోత్సవం

జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుపవలసిందిగా అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 11

జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు అన్ని రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు, తమ తమ ప్రాంతాల అంతటా కాంగ్రెసుసంస్థ వజ్రోత్సవాలను భారీయెత్తున జరుపవలసిందిగా అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ వజ్రోత్సవ సప్తాహ కాలంలో కాంగ్రెసు వాదులు భావనగర్ కాంగ్రెసు మహాసభ చేసిన తీర్మానాలను ప్రజలలో విరివిగా ప్రచారం చేయాలని శ్రీ రెడ్డి సూచించారు.

శ్రీమతి విజయలక్ష్మి ఇంగ్లండ్ పర్యటనం

న్యూఢిల్లీ, జనవరి 11

త్రీమతి విజయలక్ష్మి భారత దేశ హైకమిషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడికి వచ్చారు.

కొద్ది రోజులలో భారత సందర్శనార్థం రానున్న బ్రిటిష్‌రాణి ఎలిజబెత్‌కు స్వాగత, యాత్రా సౌకర్యాన్నాపాటు చేయడంలోనలహా లివ్వడానికి శ్రీమతి విజయలక్ష్మి ఇప్పుడు స్వదేశం వచ్చారని తెలుస్తున్నది.

జిల్లా సంఘాల వ్యవహారాలపై రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలు

"ఆంధ్రభూమి ప్రతినిధి"

హైదరాబాదు, జనవరి 11

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈసాయంత్రం ఇక్కడ శ్రీ పళ్లంరాజు అధ్యక్షతన సమావేశమై 1962, సాధారణ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే పద్ధతి నిర్దేశించింది.

సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసు ప్రచారోద్యమాన్ని బలవత్తరంగా నిర్వహించేందుకు ఒక ఆర్థిక ఉపసంఘాన్ని మరొక ప్రచారోప సంఘాన్ని కార్యవర్గం నియమించింది.

ఆర్థికోపసంఘంలో ఈ క్రిందివారున్నారు: శ్రీ యుతులు క్రొత్త రఘురామయ్య, ఏ. సి. సుబ్బారెడ్డి, బుద్ధి సుదర్శనం, బి. రాజగోపాలరావు, ఎం. హరిశ్చంద్రప్రసాద్, అల్లూరి సత్యనారాయణ రాజు- పబ్లిక్ వర్క్సు మంత్రి, ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, పిడతల రంగారెడ్డి (ప్రణాళికామంత్రి), యార్లగడ్డ శివరామకృష్ణ ప్రసాద్, వల్లూరి బసవరాజు, ముకుందాస్ మలాని, కొత్తూరు పీతయ్య గుప్త.

ప్రచారోప సంఘసభ్యులు: శ్రీయుతులు మొసలికంటి తిరుమలరావు, కొవ్విడి లింగరాజు: దుగ్గిరాల బలరామకృష్ణయ్య గొట్టిపాటి బ్రహ్మయ్య, నంబూరి శ్రీనివాసరావు వల్లూరి సుబ్బారావు, బొమ్మా శేషిరెడ్డి, ఎస్. రామమోహనచౌదరి బొమ్మకంటి సత్యనారాయణరావు, టి. హయగ్రీవాచారి. పి. వి, నరసింహారావు. డాక్టర్ శ్రీ చెన్నారెడ్డి పొగాకు పుల్లారెడ్డి, పెమ్మరాజు వెంకటరావు.

మహబూబునగర్, హైదరాబాదు, వరంగల్ జిల్లా కాంగ్రెసు సంఘాల పౌర సముత్సుల ఎన్నికల గురించి వచ్చిన నత గా దాలను కార్యవర్గం చర్చించి, సంస్థాంతర్గత ఎన్నికలలో కలిగే తగాదాలన్నిటినీ జిల్లాకాంగ్రెసు ఎన్నికల వివారణసంఘాల పరిష్కారానికి పంపివేయాలని, ఇంకా అప్పీలు చేసుకోదలచుకుంటే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి వ్రాసుకోవాలి. అని కార్యవర్గం నిర్ణయించింది.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం గురించి ఏర్పడిన వివాదం విషయంకూడా చర్చించి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ విధంగా తీర్మానం చేసింది.

కార్యవర్గానికి జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు నియామకం చేసిన కె.వి. రాజు హాలె వెంకటనారాయణుల సభ్యత్వం రద్దు అవుతుంది. ఈ నియామకాలు కాంగ్రెసు నియామవళికి విరుద్ధమని కార్యవర్గం అభిప్రాయపడింది. జిల్లా కాంగ్రెసు కార్యవర్గానికి డి. పెరుమాళ్ళు, వి. దానిరెడ్డిల ఎన్నిక సక్రమమైనదని నిశ్చయించింది. శ్రీ వి. కృష్ణమూర్తి జిల్లా కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నిక అయినప్పుడు అయన జిల్లా కాంగ్రెసు సభ్యుడు అవునో కావో ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలిస్తుంది. కాంగ్రెసు కార్యవర్గంలో మరొక సభ్యుడైన టి. వీరభద్రరావు మళ్ళీ పోటి చేయాలని నిశ్చయించింది.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సభ్యులు 88 గురిలో ఈ సమావేశానికి 80 మంది హాజరైనారు, ముఖ్యమంత్రి తదితర మంత్రులు కూడా హాజరైనారు.

ఏప్రిల్ చివరివారంలో కాని, మేమొదటివారంలో గాని కర్నూలులో ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభలు జరిపించాలని కార్యవర్గం నిశ్చయించింది.

ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్యసమావేశాలు ఇకముందు రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో పిలుస్తగ వస్తుంది సంవత్సరాంతంలో అని పించాలనికూడా కార్యవర్గం నిశ్చయించింది.

జబల్‌పూర్ మేయర్‌గా స్వతంత్రుని ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి పరాజయం

జబల్‌పూర్, జనవరి 11

జబల్‌పూర్ నగర మేయరుగా ప్రజా సోషలిస్టులు బలపరచిన స్వతంత్రుడు పండిత్ భవానీ ప్రసాద్ తివారి పెద్ది మెజారిటీతో ఎన్నికైనారు. అయనకు 27 ఓటులు రాగా, కాంగ్రెసు అభ్యర్థికి 12 ఓటు మాత్రమే వచ్చాయి.

అమెరికాలోని విస్కంసిన్ విశ్వకళా పరిషత్తు అధ్యాపక బృందం ఇటీవల మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలను సందర్శించినప్పుడు తీసిన చిత్రం.

ఎడమనించి కుడికి: శ్రీమతి కళ్యాణకుట్టి అమ్మ, డాక్టర్ మాల్యియా ఏప్రిడ్‌మన్, డాక్టర్ హెన్రీ సి. హార్ట్, ప్రభాకర్, బాలకృష్ణ నాయర్, డాక్టర్ క్లిఫర్డులాడ్లి, డాక్టర్ డేవిడ్ వి. పామన్‌లు.

మానవులకు తగని స్థితిలో శ్రీ లుముంబా

నిర్బంధంలో నుంచి శ్రీ దయాళ్‌కు వ్రాసుకున్న లేఖలో వెల్లడి

లియోపాల్డ్‌విల్లి, జనవరి 11

శ్రీ లుముంబా నిర్బంధితుడైన కాంగో మాజీప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా ఒక లేఖవ్రాసి, రహస్యంగా, ఐక్యరాజ్యసమితి ప్రతినిధి రాజేశ్వరదయాళ్‌కు పంపినట్లు నేడు వెల్లడయింది.

"మానవులకు తగని అసహ్యకర పరిస్థితులలో హీనంగా బూట్ బడుతూ నేనూ, నా సహచరులేడుగురూ (ప్రజా ప్రతినిధులు) ఇక్కడ ఫ్లైట్ విల్లి జైలులో వున్నాం. న్యాయశాస్త్ర బద్ధంగా నిర్మితమైన న్యాయస్థానంలో మమ్మల్ని మేము సమర్థించుకుంటూ వాదించేటంత అవకాశంకూడా లేదు" అని శ్రీ లుముంబా ఈ లేఖలో తెలియజేశారు.

అయన ఈ లేఖలో "అసిలు మానవ వ్యక్తిత్వాన్ని, మానవజీవితాన్ని గౌరవించడమే చేతగానివాళ్లు కాంగోలో శాంతిభద్రతల నెలా పునరుదరించగలరు?" అని ఘట్టిగా సవాల్ చేశారు.

"ఈ హీనపరిస్థితు లనుభవిస్తూ కూడా నేను మనోధైర్యాన్ని కోల్పోవడంలేదు. సమితి మమ్మిా విషవలయంనుంచి తప్పించగలదని ఆశిస్తున్నాము....ఏమైనా కాంగోసంతతి యావత్తు ఒకటిగా పరస్పరం రాజీకుదుర్చుకోవడం నుత్తమమని నేనిప్పటికి విశ్వస్తున్నాను" అనికూడా శ్రీ లుముంబా వ్రాశారు.

ఇదే ఉద్దేశంతో సమితి పథకర్తుల సంఘం కృషి చేస్తున్నది. శ్రీ కసావుబూ కూడా ఇదే ఉద్దేశంతో అఖిలపక్ష సమావేశం జరుపవలసిన మని అంటున్నారు.

కటాంగాలో

ఇదిలావుండగా ఉత్తరకటాంగాలో సూత్రధారిత్వాన్ని, ప్రభుత్వాన్ని నెలకొల్పుకున్న బలూబాలకు అండగా నిలచిన కెనైన్ లుండులా సైనికులు మొంబో సైనికులపై దుర్దణకు దిగకుండా అడ్డుకోవానికి సమితి ప్రతినిధులు అదనపు సైన్యదళాలను పంపుతున్నారు.

కటాంగా రక్షణ మంత్రి శ్రీ జోసెఫ్ కాసా రాతి ఒకరేడియో కేంద్రంలో ప్రసారంచేస్తూ "ఇప్పుడు మన దళస్థితి సైన్యం చేతుల్లో వుంది" అన్నారు. కటాంగా అధ్యక్షుడు మోంబే "సమితి వెంటపడుతుంటా అనుయాయుల సైన్యాన్ని కటాంగా నుంచి పంపి గట్టిది. కోబోతే నేనే తగు చర్య తీసుకోవలసి వస్తుంది" అని హెచ్చరణం పంపించారు. శ్రీ మోంబే పెట్టిన గడువు గడచి అర్ధరాత్రికే ముగిసింది.

బలూబాల రాజధాని మోరోలో సమితికి చెందిన 200 మంది సైనికులున్నారు. ఇప్పుడు వారి పరిస్థితి అక్కడికి వెళ్ళి బలూబా, మోంబే సైనికులమధ్య యుద్ధం పొంగకుండా అవగలరని ఒక ఓవరబుకర్త వెల్లడించారు.

సమితి ప్రతినిధులు అక్టోబరు 17న బెంబేతో చేసుకున్న ఒడంబడిక ప్రకారం బలూబా తిరుగుబాటు దారులను నిరాయుధుల్ని చేయవలసిన బాధ్యతేగాని, మరొక సైన్యాన్ని నిరాయుధుల్ని చేయవలసిన బాధ్యత లేదు.

టిటో, టోరేల ప్రకటన

బెల్‌గ్రేడ్, జనవరి 11

ఆరు రోజులపాటు యుగోస్లావియాలో పర్యటించిన గినియా అధ్యక్షుడు సెకోటోరే, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

అందులో "సామ్రాజ్యవాదులు, వలస పాలకశక్తులు కాంగో అంతరంగిక సమస్యలో జోక్యం కలిగించుకుని రాజకీయత్వాన్ని విచ్ఛిన్నం చేయజేశారు. ఈ బాధ్యతి అలాంటి రాజ్యాలదే అగ్రేనా, సమితికగల నైతిక బాధ్యతకూడ అంతకు తక్కువది కాదు" అని వారు విమర్శించారు.

టిటో, టోరేలు ఆఫ్రికాసమస్యకు పరిష్కారం "స్వయం నిర్ణయ సూత్రాన్ని పాటించడమే" కని ఈ ప్రకటనలో ఉద్ఘాటించారు.

కాంగ్రెసు నూతన కార్యవర్గానికి అధ్యక్షునిచే 10 మంది నియామకం

కోశాధికారి, కార్యదర్శుల పదవులలో మార్పు లేదు: నూత్న సభ్యుడు శ్రీ సుఖాడియా మాత్రమే

న్యూఢిల్లీ, జనవరి 11

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నిబంధనల ప్రకారం తాము నియమించ వలసిన 13 గురు కార్యవర్గ సభ్యులలో, పదిమంది పేర్లను నేడు ప్రకటించారు. వీరిలో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తప్ప మిగతా అందరూ పాత కార్యవర్గ సభ్యులే.

ఇటీవల అమలులోనికి వచ్చిన నియమనిబంధనల ప్రకారం అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కార్యవర్గముతో అధ్యక్షునితోనటి 21 మంది సభ్యులుంటారు.

అందులో ఎ. ఐ. సి. సి. సభ్యులు పదు గాఎన్నుకున్నవారు ఏడుగురు కాంగా లి. మిగతా 13 మందిని అధ్యక్షులే నియమిస్తారు. ఇప్పుడు శ్రీ రెడ్డి పదిమంది పేర్లను ప్రకటించారు. వారు- శ్రీ పంత్, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీజగ్‌జీవన్‌రాం శ్రీ యు. యస్. ధేబర్ శ్రీ ఎస్. కె. పాటిల్. శ్రీమాఫీజ్ మహ్మద్ ఇబ్రహీం శ్రీకామరాజ నాడార్, శ్రీ యస్. నిజలింగప్ప, కుమారి అఫామైత్రీ, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా.

తాము నియమించవలసిన మిగతా ముగ్గురు పేర్లను ఈవెలాఖరులోగాప్రకటించగలమని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

పూర్వంవలె నూతనకార్యవర్గంలో ఎస్. కె. పాటిల్ కోశాధికారిగా. శ్రీ సాదిక్ అలీ, శ్రీ జి. రాజగోపాలన్, కుమారి అఫామైత్రి కార్యదర్శులుగా వ్యవహరిస్తారని అధ్యక్షులు విపరించారు.

భావనగరు కాంగ్రెసు ఈ దిగువ ఏడుగురిని కార్యవర్గానికి ఎన్నుకున్న సంగతి మా పాఠకులకు విదితమే; శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ వై. బి. చవాన్. శ్రీ సాదిక్ అలి, శ్రీ రాజగోపాలన్, సర్దార్ దర్బారా సింగు, శ్రీహరి కృష్ణమేహతాబ్, డాక్టర్ రాం సుభాగ్‌సింగ్.

వీరిలో శ్రీ సింగ్ తప్ప మిగతా ఆరుగురు పాత కార్యవర్గంలోకూడా సభ్యులే.

తమకుఅనుభవజ్ఞులైనసభ్యులనమాయం-ముఖ్యంగా రానున్న ఎన్నికల దృష్ట్యా - చాలా అవసరం గనుక వారిని మళ్ళీ కార్యవర్గంలో నియమించు కున్నట్లు శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేకరులకు వివరించారు.

ఈ నూతన కార్యవర్గ ప్రథమ సమావేశం ఫిబ్రవరిరెండవవారంలో జరుగుతుందని, సాధ్యమైతే ఢిల్లీలోగాక మరొకచోట ఈ సమావేశం జరుపనున్నామని అధ్యక్షులు వెల్లడించారు.

ఈ కార్యవర్గం ప్రథమ సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఆరుగురు సభ్యులను ఎన్నుకుంటుంది.

ఇలా ఎన్నిక కాగల ఆరుగురూ కేంద్ర ఎన్నికల సంఘంలో ఎక్స్-అఫిషియో సభ్యులుగా కూడ వుంటారు. కేంద్ర ఎన్నికల సంఘానికి లోగడనే అయిదుగురు ఎన్నికైన సంగతి మా పాఠకులకు విదితమే.

కార్యవర్గ ప్రథమ సమావేశం జరిగిన తర్వాత కొద్ది రోజులకే అన్ని ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం ఒకటి ఢిల్లీలోగాని, పశ్చిమ బెంగాలులోగాని జరుగుతుందని శ్రీ రెడ్డి వెల్లడించారు.

రక్షణ మంత్రులు

అవసరం లేని రాజ్యాలు

న్యూఢిల్లీ, జనవరి

ప్రపంచంలో ఎంపూర్ణ నిరాయుధీకరణ తప్పదనీ ఈ లక్ష్యాన్ని చేరగానే ప్రపంచంలో రాజ్యాలకు రక్షణ బెడదలు వదలిపోగలవనీ రక్షణమంత్రి శ్రీ మీనన్ నేడు రక్షణశాఖా అధ్యక్షత్యంలో ఏర్పాటైన ఒక గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. సంపూర్ణ నిరాయుధీకరణ సాధించటంతో ఒక నూతన ప్రపంచవ్యవస్థ అవతరిస్తుంది రక్షణ మంత్రులు, రక్షణ వ్యయం, సైనికులు, నావికులు వైమానికులు, అవసరం లేకుండా పోతారు

ప్రతి వక్తి నాగరికుడై మానవునివలె జీవించగలుగుతాడు అని తయన అన్నారు

స్వర్ణదేవాలయంలో అకాలీలు కత్తులుదూసుకున్న సంఘటన

40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారిగా మాస్టర్ తారాసింగ్ అవమానితుడైన వైనం

అమృత్‌సర్, జనవరి 11

నేటి సాయంత్రం స్వర్ణ దేవాలయంలో అకాలీదళం ఆధ్వర్యంలో జరిగిన సభలో అకాలీ ఉద్యమకారులు మాస్టర్ తారాసింగ్‌ను హేళనచేసి. పిడికిళ్ళుబిగించి దౌర్జన్యంచెయ్యడానికి పూనుకున్నారు.

90 నిముషాలు జరిగిన యీ సమావేశం అల్లరిలో ముగియగానే మాస్టర్ తారాసింగ్‌కు హాని జరగకుండా చూడటానికి వాలంటీర్లు బందోబస్తుతో అయనను సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్ష సాగించిన ప్రాంతానికి తీసుకొనివెళ్ళారు.

10 వేలమంది హాజరైన ఈ సమావేశంలో మాస్టర్ తారాసింగ్ ప్రసంగించడానికి లేవగానే ప్రేక్షకులలో ఒక వైపునుంచిలోనులోనడం, కూతలు పెట్టటం ప్రారంభమైనది. తారాసింగ్ ముర్దాబాద్, ఫతేసింగ్ జిందాబాద్ అన్న నినాదాలు చేయబడ్డాయి. దానిపై తారాసింగ్ అనుచరులు అయనకు అనుకూల నినాదాలు ప్రారంభించారు. కొద్ది క్షణాలలోనే వైరుధ్యభోసితీగలను తెంపివేసి, పిడికిళ్ళు బిగించిన రేడీముఠా అయనను సమీపించడం జరిగినది. దానిపై తారాసింగ్ అనుచరులు కత్తులనుదూసి అయనను రక్షించటానికి వేదికపై అండగా నిలచారు. అకాలీదళం వాలంటీర్లు అయనను బందోబస్తుతో ఫతేసింగ్ ఉన్న కుటీరానికి చేర్చారు. కొందరు ప్రేక్షకులు ఫతేసింగ్ వద్దకు వెళ్ళి సభలోమాట్లాడి సముదాయించమని కోరగా తనకు ఓపిక లేనందువల్ల అక్కడకు వెళ్ళజాలనని, ఫతేసింగ్ సమాధాన మిచ్చారు.

40 సంవత్సరాల సుదీర్ఘరాజకీయ జీవితంలో మాస్టర్‌తారాసింగ్ స్వర్ణ దేవాలయంలో అనేకసార్లు ప్రసంగించినా ఇటువంటి దౌర్జన్యచర్యలను ప్రేక్షకులు పూనుకొనడం ఇదే మొదటిసారి.

న్యూఢిల్లీనుంచి నిన్న కడకు వచ్చిన అకాలీనాయకుడు, మాస్టర్ తారాసింగ్ సంత్‌ఫతేసింగ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

పోలీసులను తప్పించుకొని తిరుగుతున్న కార్యకర్తలంతా పోలీసులకు స్వాధీనం కావాలనికూడా మాస్టర్ తారాసింగు సూచించారు.

న్యూయార్కు పత్రి

న్యూయార్కు, జనవరి 11

ప్రారంభం:	22 04
ముగింపు	22 02

లావోస్ సమస్యపై చర్చకు 14 రాజ్యాల సమావేశం

కాంబోడియా సూచనకు కృశ్చేవ్ డిగాల్ ప్రభృతుల ఆమోదం

ఫ్రాంఫెన్, జనవరి 11

లావోస్ పరిస్థితిని చర్చించడానికి ఒక తటస్థ దేశంలో 14 రాజ్యాల ప్రతినిధుల సమావేశంజరగాలని తానుచేసిన సూచనను కృశ్చేవ్ డిగాల్ హచిమిన్‌లు ఆమోదించారని కాంబోడియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసినది.

ఇండోచైనా భవితవ్యాన్ని నిర్ణయించిన 1954 నాటి జెనీవా సమావేశంలో పాల్గొన్న దేశాలు లావోస్ పర్యవేక్షక సంఘంలోని సభ్య రాజ్యాలు అమెరికా, లావోస్ పొరుగున ఉన్న 8 రాజ్యాలు ఈ సమావేశంలో పాల్గొనాలని కాంబోడియా సూచించినది.

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, జనవరి 10

లావోస్‌లో ప్రస్తుతంనెలకొన్న పరిస్థితిదృష్ట్యా ఆదేశంప్రాతంత్ర్యంనిలుస్తుందో లేదోనిర్దుష్టంగా చెప్పలేమని అమెరికా జెనేవా విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షుడు థామస్ పోర్టర్ నేడిక్కడ అన్నారు. రష్యా రాయబారితో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డుల్లస్ హెచ్చరి చర్చలు జరిపి వచ్చిన తరువాత ఈ సంగతి ఎడుట ఇచ్చిన సూచనను ఎన్ని రకువాత పోర్టర్ పై విధంగా అన్నారు.

రష్యాకు లావోస్ ప్రభుత్వం హెచ్చరిక

వియెంటియాన్, జనవరి 11

లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూలురైన ఉపరాజాలు పార్టకు రష్యా ఏమాత్రాలద్వారా ఆయుధాలను సరఫరా చేయడం తక్షణం మానని పక్షంలో ఈ ప్రదేశాన్ని ఎదుర్కొనటానికి లావోస్ ప్రభుత్వం చర్యలను తక్షణమే తీసుకొనక తప్పదని లావోస్ ప్రభుత్వం రష్యాను హెచ్చరించినది. హెచ్చరికగల సందేశం లండన్‌లోని రష్యా రాయబారి కార్యాలయం ద్వారా మాస్కోకు పంపించబడినది.

లార్డ్ హెూమ్‌కు శ్రీ నెహ్రూ జవాబు

లండన్, జనవరి 11

లావోస్ సమస్యపై గత వారాంతంలో ప్రధాని నెహ్రూకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హెూమ్ పంపిన అత్యవసర సందేశానికి శ్రీ నెహ్రూ పంపిన సమాధానం నేడు అయిదకు అందజేయబడినది.

బ్రిటన్‌లో ఇండియా తాత్కాలిక హైకమిషనరు శ్రీ టి. యస్. కేశ్ ఈ సమాధానాన్ని లార్డ్ హెూమ్‌కు అందజేశారు. బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడీవిషయం వెల్లడించి, లేఖాంశాలను వెల్లడించడానికి నిరాకరించారు.

లావోస్ అంతర్జాతీయ సంఘం అధ్యక్షుని హోదాలో అ సంఘాన్ని తిరిగి సమావేశపరచటానికి ఇండియా మాత్రం ముందుగా తగు చర్యలుతీసుకోవాలని లార్డ్ హెూమ్ సరహద్దాంతం ఏదారి పిదాలు వ్రాసిన లేఖలో సూచించినట్టు తెలుస్తున్నది.

నగలకు మెరుగు పెడతామంటూ నగరంలో తిరిగే మోసగాండ్ర ముఠా

ఒకని అరెస్టు ముగ్గురు పరారీ

హైదరాబాదు, జనవరి 11

పాతసొమ్ములకు మెరుగుపెడతామంటూ నమ్మశక్యమైనకరపాలీలుగల వివిధ రూపాలలో పెట్టలు పట్టుకొనితిరుగుతూ, అతవాళ్ళను మోసగించి, బంగారం అపహరించే ఘాటగాండ్రముఠాలు జాగ్రత్త కనిపెట్టాలని

వెంకటాచారి అ[illegible] పరిస్థితులు చేయడంతో యీ మోసగాండ్ర పురా జాతకం బయటపడ్డాయి.

ఒకవారం క్రిందట [illegible] ప్రభుత్వ సిబ్బంది [illegible] నగలకు మెరుగు పెడతామని [illegible] తిరుగుతుండటం చూశారు.

మెరుగుపెట్టడానికచే [illegible] నగలను రసాయనిక ప్రవేశం ఉన్న జాడీలో ముంచెత్తుతారు. నగలకు మెరుగు వస్తుందేమని చూడి చప్పుడు లేకుండా కంటబడకుండాని అనగ తూకం మాత్రం కొంత తగ్గిపోయింది. అవిధంగా తగ్గిపోయిన తూకంవారు బంగారం అ జాడీలో ఉండిపోతుంది. ఈ విధంగా నమ్మకంగానే రోజుకు 4,5 తులాల బంగారం మోసగించి కాజేస్తుంటుంది మోసగాండ్ర ముఠా.

వెంకటాచారిని అరెస్టుచేసి మీ ఫ్రెటుయోదుట హాజరుపరచారు. ఇంకా ఆ ముఠాకు చెందిన ముగ్గురు పరారీలో ఉన్నారు.

సంక్రాంతి పండుగకై ప్రత్యేకంగా తెప్పించబడినవి
బనారస్ బ్రోకేడ్ - సిల్కు
చీరలు
ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు
ఫ్యాషన్స్
పార్క్‌లేన్ - ఫోన్: 62258 - సికింద్రాబాద్

పంచాంగం
గురువారం
12 జనవరి 1961

తి కార్తీక సం॥ర పుష్య బహుళ తదియ సాయంత్రం 6-45 వరకు. విశాఖ రాత్రి 2-30 వరకు వర్జ్యం ఉదయం 8-50 వరకూ 10-22 వరకూ. పునః తెల్లవారు జామున 6-18 మొదలు.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు తేజి, వస్త్రనూలు తేజి, నూనె దినుసులు పెరుగుదలగా ఉండును చింతపండు, బెల్లం, పసుపు, మిర్చి వగైరా మందుకుగా ఉండును ధాన్యాలుఅవరాలు తేజిలో నిలకడగా ఉండును.

రైతులకు :- కొత్త పనులు ప్రారంభించుటకు, చెట్టు నాటుటకు, కోతలకు, వండ్ల దినుసులు దింపుటకు, పశువులు కొనుట, అమ్ముటకు అనుకూలము.

స్త్రీలు :- నూతన పనులకు, ప్రయాణాలకు, డబ్బు ఇచ్చి పుచ్చుకొనుటకు, శుభ కార్యయత్నాలకు, గృహాది పరిష్కారాలకు, నూతన పనిచేయాలకు, దావాలు దాఖలు చేయుటకు, పెట్టుబడులు పెంచుకొనుటకు, స్థిరాస్తి పెంపుదలకు, శుభకార్యపనులకు అనుకూలము

అశుభ్ర సంఖ్యలు - 3 0 8

ఆంధ్రభూమి

గురువారం జనవరి, 12

కాంగో సమస్య పరిష్కార పద్ధతి

కాంగోలో పరిస్థితులు చక్కబడే నూతనలు కనుపూరు మేరలో ఎక్కడా కన్పించడంలేదు సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షోల్డ్ రాకవల్ల కూడా పరిస్థితిలో మార్పు రాలేదు ఉత్తర కటాంగాలో ఒక రాష్ట్రం స్వతంత్ర ప్రకటనపైన ప్రకటించుకు ప్రధాన మంత్రి అనుయాయులు దాష్టీకపరచుకు కన్పిస్తుంది కలనల్ జోసెఫ్ మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడినవి అయితే కనవూబూ సేనాపతి మొబుటూపై చర్య తీసుకోగల స్థితిలో లేరు ప్రధానమంత్రి లుముంబాకు వ్యతిరేకులంగా ఇంత వరకూ కనవూబూ కలనల్ మొబుటూను సమర్థిస్తూ వచ్చినందువల్ల సైన్యంపై అధికారం ప్రధాన మంత్రికి గాని, అధ్యక్షునికి గాని లేనందువల్ల కాంగోలో శాంతిని నెలకొల్పడం వీరిద్దరికి సాధ్యం కావడం లేదు.

కాంగో సైనికులు సేనాపతి కలనల్ మొబుటూ పట్ల చాలా అసంతృప్తి చెంది వున్నారు. సైనికులకు వేతనాలు సరిగ్గా ముట్టడం లేదు. కలనల్ మొబుటూ అధికారం ఏ క్షణంలో అయినా అంతంకావచ్చును. కాంగోలో ప్రస్తుత అస్థిమిత పరిస్థితులలో సైన్యం కూడా తిరుగుబాటు చేసే తీవ్ర అంతర్యుద్ధం తప్పదు బలూబాజాతి స్వాతంత్ర్యం ప్రకటించుకోవడంతోకటంగా రాష్ట్రంలోనూ అంతర్యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదంవుంది. కటంగా రాష్ట్ర అధ్యక్షుడు మోసే షోంబె ఐక్యరాజ్య సమితికి "అంత్య సందేశం" పంపించారు. బలూబా తెగకు సహాయ పడేందుకు వచ్చిన లుముంబా సైనికులను తక్షణం ఆ ప్రాంతం నుంచి వెళ్లగించాలని షోంబె ఈ సందేశంలో సమితిని కోరారు కటాంగా రాష్ట్ర అధ్యక్షుని కోరికను ఐక్యరాజ్య సమితి మన్నించలేదు.

ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి సామరస్య సంఘం కాంగోలోని కక్షదారులందరి మధ్య రాజీ కుదర్చడానికి కృషిచేస్తున్నది. ప్రస్తుతం తగాదా పడుతున్న వారందరూ రాజీకి సుముఖంగానే గాక ఆత్రంగా వున్నారని సమితి సామరస్య సంఘ సభ్యులు భావిస్తున్నారు. అయితే వీరందర్నీ సమావేశపరచి, సామరస్యం నెలకొల్పడం ఎలాఅన్న ప్రశ్నకు సామరస్య సంఘానికి సమాధానం లభించలేదు. సమితి సామరస్య సంఘం కాంగోలోని అన్ని ప్రాంతాలను ఇంకా సందర్శించ లేదు. కేవలం పర్యటన వల్ల ప్రయోజనం వున్నట్లు కన్పించలేదు.

కాంగోలోని విభిన్న వర్గాలను ఏకం చేయగల 'లక్ష్యం' లేదు. ప్రాంతీయ భావం ప్రజ్వరిల్లిందే గాని జాతీయభావం ఏర్పడలేదు. బహు నాయకత్వం వల్ల, ప్రజల్లో ఐకమత్యం ఏర్పడ్డానికి అవకాశం లేకుండా పోయింది. ప్రజలు చైతన్యవంతులు గారు. ప్రజా నాయకులు పరిపాలనా బాధ్యతల నిర్వహణలో అనుభవం కలవారు కాదు. అందువల్లనే అందరూ సఖ్యతను, శాంతినీ కాంక్షిస్తున్నా, ఆ రెంటినీ సాధించేందుకు సామరస్య సంఘానికి మార్గం కన్పించడం లేదు.

భద్రతామండలి ఈ రోజున కాంగో సమస్యను పరిశీలిస్తున్నది. భద్రతామండలి తీర్మానాలవల్ల కాంగో సమస్య పరిష్కారం కాదు. కాంగోలోని అన్ని వర్గాల నాయకులనూ ఒక కేంద్ర రాజ్యంలో సమావేశపరచి అఖిల కాంగో జాతీయ ప్రభుత్వ స్థాపనకు కృషి చేయవలసి వుంటుంది. అఖిల కాంగో జాతీయ ప్రభుత్వం ఏర్పడి, దేశంలో మామూలు పరిస్థితులు ఏర్పడేవరకూ శాంతిరక్షణ బాధ్యతను సమితి సైనికదళం నిర్వహించవలసి వుంటుంది. ప్రజల ఆర్థిక పరిస్థితులను వృద్ధి చేయడానికి సమితి ప్రత్యేక నిధినుంచి హెచ్చుగా ఆర్థిక సహాయం చేయవలసి వుంటుంది. ప్రజల ఆర్థికస్థితిలో మార్పు తీసుకు రావడానికి తగిన ప్రయత్నం లేకపోతే రాజకీయ సమస్య పరిష్కారం కాదు. అథవా ఏదో ఒక పరిష్కారం లభించినా, ఆ పరిష్కారం స్థిరంగా వుండదు.

లియోపాల్డు విల్లీలో ఆయుధాల నిషేధం

లియోపాల్డు విల్లీ, జనవరి 10

తమకు జీతాలు ఇవ్వనందున రేపటి నుండి తిరుగుబాటు చేస్తామని పోలీసులు బెదిరించినదాన్ని పురస్కరించుకుని లియోపాల్డు విల్లీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంతటా ఆయుధాల ఉపయోగాన్ని నిషేధించింది.

నిన్న సమితి అధికార్లు హడావుడిగా సమావేశాలు జరిపి తమసేనలను సన్నద్ధులను చేశారు,

ఆదివారంనాడు తమ రాష్ట్రంలో ప్రవేశించిన లుముంబా అనుకూల సైన్యాలను సమితి నిరాయుధం చెయ్యకపోతే ఉత్తర కటాంగాలోని మొనోనోపై దాడి చేస్తామని కటాంగా అధ్యక్షులు శ్రీ షోంబె బెదిరించారు

లండన్, జనవరి 10

బోమో కెన్యట్టాను విడుదల చేయడానికి నిరాయించారనీ, ఈ విషయమై మంత్రుల అభిప్రాయాలుగా ప్రకటితమైన వార్తలు నిరాధారాలని ప్రాంతీయ కార్యాలయం ప్రకటించింది

గ్రామ ప్రాంతాలలో నిరుద్యోగులకు ఉపాధి

కొత్త అవకాశాలు

దేశంలో, అందునా గ్రామసీమలలో ఉన్న అపారమైన అంగబలాన్ని వీలైనంతమేరకు సద్వినియోగ పరచడం ఎలాగు అన్న విషయంపై తృతీయ ప్రణాళికా కాలంలో ముఖ్యంగా దృష్టి సారించడం జరుగుతుంది కృషియ ప్రణాళిక ముఖ్య లక్ష్యాలలో దీనిని ఒకటిగా పెట్టుకోవాలని ప్రణాళిక కర్తలు నిర్ణయించారు. అచిరకాలంలోనే వివిధ రాష్ట్రాలలో నిర్ణీత ప్రాంతాలలో ప్రయోగాత్మక పథకాలను ప్రారంభించి, గ్రామీణ జనానికి పని కల్పించడంలోనం కొన్ని కార్యక్రమాలను అమలు జరుపుతారు.

ఈ ప్రయోగాత్మక పథకాలను రూపొందించి అమలు జరపడంలో లభించే అనుభవంతో తృతీయ ప్రణాళికలో చేర్చదగు సమగ్రమైన కార్యక్రమాన్ని, సవివరమయిన పథకాలనూ తయారు చేస్తారు. గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నిరుద్యోగులకు సరిపడగా పనిలేనివారికి పని కల్పించడం కోసం యీ సమగ్ర కార్యక్రమాన్ని అమలు జరపడానికి పథకాలను తయారు చేస్తారు. తృతీయ ప్రణాళికా కాలంలో సాధించబోతున్న అభివృద్ధిని, పెట్టదలచిన పెట్టుబడిని బట్టిచూస్తే దేశంలో మొత్తం 1 కోటి 40 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టి అవుతాయి ఇందులో 1 కోటి రెండు లక్షల ఉద్యోగాలు వ్యవసాయేతర రంగాలలోను, తక్కినవి వ్యవసాయ రంగంలోను ఏర్పాటు అవుతాయి.

వ్యవసాయ చిన్నతరహా పరిశ్రమలూ, వాణిజ్యం వంటి వివిధ రంగాలలో ప్రణాళిక పథకాల ద్వారా పని తక్కువగా ఉండి, చాలీ చాలని ఉద్యోగాలు చేస్తున్నవారిలో కొందరికి చేతివిండా పని దొరికే అవకాశం ఏర్పడుతుంది. అయితే ద్వితీయ ప్రణాళిక అంతంనాటికి నిరుద్యోగులుగా ఉన్న గ్రామికజనానికీ, ఆ తర్వాత వారిలో వచ్చి కలిసే 10 లక్షల మంది అదనపు గ్రామికజనానికి ఇంకా పనులు చూపించవలసి ఉంటుంది.

ఈ విధంగా చూస్తే గ్రామీణ ప్రాంతాలలోని కార్యక్రమాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఎందుకంటే, వీటివల్ల అనేక మందికి పని దొరకడమే కాక, గ్రామాలలో ఉత్పత్తి సాధనాలనూ ఉత్పత్తిని పెంపొందించడానికి కూడా అవకాశం ఏర్పడుతుంది. వీలైనంత వరకు గ్రామీణ యువకులను గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోనే సముద్ధుకోగలిగితే అది లాభకరమయిన పరిణామంగా భావించవలసి ఉంటుంది పైన చెప్పిన ప్రయోగాత్మక పథకాలను యీ శీతాకాలంలో ప్రారంభించి 1961-62 సంవత్సరాంతం వరకు సాగిస్తారు. నిపుణత లేని పాటకవ జనానికి స్వల్ప నిపుణత వున్న కార్మికులకు అనేక మందికి యీ ప్రయోగాత్మక పథకాల ద్వారా పనులు దొరుకుతాయి. నిరుద్యోగం అధికంగా ఉంది. స్వల్పకాలిక వ్యవసాయాది కార్యక్రమాలలో అధికోత్పత్తిని సాధించడానికి బాగా అనువైన ప్రాంతాలలో ముఖ్యంగా యీ పథకాలను అమలు జరుపుతారు.

ఈ ప్రయోగాత్మక పథకాల క్రింద సాగించే కార్యక్రమాలు ఇరిగేషను వరద నివారణ, చిన్ననీటి వనరులు, భూమి బాగుచేత, వ్యవసాయ భూములలో నీరు నిలవకుండా నివారణ చర్యలు తీసుకోవడం, మురుగు పారుదల, చవిటినేలల బాగుచేత, అడవులు నాటడం, భూసార సంరక్షణ, రోడ్ల అభివృద్ధికి సంబంధించినవిగా ఉంటాయి. సమాజాభివృద్ధి బ్లాకుల ప్రణాళికలను యీ ప్రయోగాత్మక పథకాలను మేళవించి సమన్వితవద్ధతిలో కొనసాగిస్తారు. వాటి నిర్వహణలో పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీల సహకారాన్ని సంపాదిస్తారు.

కార్మిక సహకార సంఘాలు

మామూలుగా సాగించే ఇతర పథకాలకు యీ ప్రయోగాత్మక పర్కు కార్యక్రమాలకు కొన్ని విషయాలలో తారతమ్యం ఉంటుంది. ఇవి వీలైనంత ఎక్కువ మందికి పని చూపించడానికి అనువుగా రూపొందించబడ్డాయి ఉదాహరణకు కార్యక్రమాలను అమలు జరపడానికి, ప్రభుత్వ శాఖల నుండి కాంట్రాక్టులను సంపాదించడానికి మాత్రమే కాక, పరికరాల సరఫరాల కోసం కూడా కార్మిక సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. కాంట్రాక్టర్ల ద్వారా పనులు జరిపించే పద్ధతిని వీలైనంత వరకు - పరిహరించడమవుతుంది కార్మిక సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో కలిగే మరో లాభం ఏమిటంటే, తమ స్వగ్రామాల కాద్ది దూరంలో గ్రామీణులు పనిచేయడానికి వీలు అవుతుంది. అధికారులు, అనధికారులతో కూడినను శిక్షితులైన కార్యకర్తల బృందాలను ఏర్పాటుచేసి, యీ కార్యక్రమాన్ని తగు విధంగా ముందుకు నడిపించాలనికూడా ఒక ప్రతిపాదన జరిగింది. వచ్చే కొద్ద ఏళ్లకు, సవివరమైన పర్కు కార్యక్రమాలను రూపొందించడానికి అవసరమైన సమాచారం అంతా యీ ప్రయోగాత్మక పథకాల ద్వారా సేకరించవలసి వుంటుంది. గనుక, కార్మిక సహకార సంఘాలకు, గ్రామీణ సంస్థలకు అప్పగించే పనులు పూర్తిచేయడానికి, మామూలు కంటె ఎక్కువ వ్యవధి ఇవ్వాలి అని కూడా సూచించ బడినది.

పనితక్కువగా ఉండేకాలంలో కార్యక్రమాల అమలు

మామూలు వ్యవసాయపు పనులకు యిలా కార్యక్రమాలు అడ్డం కాదుకనుక ఎలాగో వ్యవసాయపు రోజులలో పాటకవు జనానికి పని ఉంటుందిగనుక, వ్యవసాయపు పనులు పూర్తియయి పని దొరకని రోజుల్లోనే యీవర్కు కార్యక్రమాలకు సంబంధించిన పథకాలను మాత్రం ముందుగానే తయారుచేసి పెట్టుకొని వ్యవసాయపుపనులయిపోగానే వాటిని అమలు పరచడం ప్రారంభిస్తారు. లాభసాటిఅయిన, ఉత్పత్తిదాయకమైన కార్యక్రమాలు వ్యవసాయపు చెరువుల తవ్వకం, మొదలైనవి ఎక్కడకొనసాగిస్తారో, ఆప్రాంతాలలో వారివలన లాభం పొందేవ్యక్తులుకూడా ఈ కార్యక్రమాలకు తగు సహాయం చేయవలసి ఉంటుంది ఈ అన్నిహేతువులవల్ల ఈ ప్రయోగాత్మక పథకాల నిర్వహణ నుండి శ్రద్ధాసక్తులతో దేశం అంతాగమనిస్తుంది వీటి పరిణామ నిర్వహణపైనే ఇకపై అమలు జరుగవలసిన సమగ్ర కార్యక్రమాల తయారీ ఆధారపడివుంటుంది. గ్రామప్రాంతాలలో నిరుద్యోగాన్ని నివృత్తి చేయడం, గ్రామీణులకు లాభసాటి అయిన పనులు చూపించడం, ఇదంతా ఈ కార్యక్రమాల ద్వారా సాధించవలసినపని.

భగీరథ కృషి

రానున్న సంవత్సరాలలో గ్రామీణ నిరుద్యోగ బాధనుతగ్గించడానికి మొత్తంమీద చాలాతీవ్రమైన కృషి జరగనున్నదని చెప్పవచ్చును. తృతీయ ప్రణాళికా కాలంలో గత దశాబ్దిలో కంటె, ఉత్పత్తిని రెట్టింపు వేగంతో పెంచాలని సంకల్పించారు. ఈతీవ్ర వ్యవసాయాభివృద్ధివలితంగా అనేక మంది గ్రామీణులకు వ్యవసాయరంగంలోనూ అనుబంధ రంగాలలోనూ ఉపాధిలభిస్తుంది. నిర్ణీతమైన వ్యవసాయోత్పత్తి లక్ష్యాలను సాధించాలని వంటి. ఎన్నోగ్రామీణ కుటుంబాలు వ్యవసాయ కార్యక్రమాలలో పాల్గొనవలసిఉంటుంది.

పరిశ్రమలను వికేంద్రీకరించడం, గ్రామీణ పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయడం, మొదలైన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వైవిధ్యాన్ని నిస్తే తీసి, కల్పించడం జరుగుతుంది. తద్వారా వ్యవసాయ రంగంలో పనులు దొరకని వారికి ఇతరత్రా ఉపాధిలభించడానికి అవకాశాలు ఏర్పడతాయి.

అంతేకాక, గ్రామ ప్రాంతాలలో ఏకాగ్రతగానో విద్యాభ్యాసం చేసిన యువకులకు నానాటికి పెరుగుతున్న సహకార సంఘాలలో కూడా ఉద్యోగాలు లభించ గలవు.

చైనాలో యువకుల స్థితి గతులు

హాంకాంగ్, జనవరి 10

చైనా యువకులు నేటికన్నా ఎక్కువ కష్టపడి పనిచేయాలనీ పార్టీ ఆజ్ఞలను శిరసావహించాలనీ ప్రభుత్వం ఆదేశిస్తున్నది. యువకులంతా కొంత విశ్రాంతిని వాంఛిస్తూ, నేడున్న పరిస్థితులపై సణుగుడు ప్రారంభించడంతో ప్రభుత్వం ఈ హెచ్చరికచేసింది.

అనతికాలంలోనే సోషలిస్టు సామాజిక వ్యవస్థను నిర్మించడానికి, యువకులంతా నిర్విరామంగా కృషి చేయవలసి వచ్చింది ఈ పరిస్థితిని యువకులు ప్రశ్నించనారంభించారు కమ్యూనిస్టు లక్ష్యం సాధించేందుకు కొంత వ్యవధిపట్టినా, సుఖజీవనం చేయాలని యువకులు అభిలషిస్తున్నారు.

కమ్యూనిస్టు యువకుల అధికార పత్రికలో ఒక యువక క్యాంగ్‌టంగ్ రచయిత ఒక లేఖ వ్రాసిని దానిని బట్టి యీ విషయం తెలుస్తున్నది "పారిశ్రామికాభివృద్ధికి కావలసిన పనులు చేశాము. దాని అభివృద్ధికై ఎడతెగని కృషిచేస్తే దుష్ఫలితాలు కలుగుతాయి" అని అరవయిత వ్రాశాడు.

"ఎడతెగని పోరాటానికి మనం ప్రాముఖ్యాన్నిస్తే, భవిష్యత్తు పై ప్రజలు విశ్వాసం కోల్పోవచ్చు. గతంలో మనం అనేక బాధలకోర్చి పోరాటాలు సలిపాము. కాని వేడు కూడా అలాగే చేస్తే, 'మనం దేని కోసం ఇంతకష్టపడి పనిచేస్తున్నాము' అని ప్రజలు ప్రశ్నిస్తారు" అని అతను అభిలాలో వ్రాశారు.

దీనికి సమాధానం వెంటనే యిచ్చారు. కమ్యూనిస్టు యువకుల పత్రికలోను, "పీపుల్సు డైలీలోను, సంపాదకీయం ప్రచారించారు "ఉత్పాదక శ్రమ విశేషకష్టంతో కూడుకున్నది. చెమటోడ్చి పనిచేయాలి అనంతమైన బాధలను ఎదుర్కోడానికి సిద్ధపడాలి. అంతిమ విజయం సాధించేంతవరకు ఇది తప్పదు. కష్టసాధ్యమైన పనులను త్వరితగతి చేయాలనే కమ్యూనిస్టు భావాన్ని యువకులు వ్యాప్తి చెందించాలి. కష్టం ఎక్కువైనకొద్దీ గౌరవం కూడా ఎక్కువవుతుంది. అని అ సంపాదకీయంలో వ్రాశారు.

ఇది జరిగిన కొంతకాలానికి పెకింగ్ ప్రభుత్వం పనికి విశ్రాంతికి సమన్వయం చేయాలని ఉత్తరువు లిచ్చింది. పనిచేసే గంటలు పొడిగిస్తే యువకుల శక్తి క్షీణించడమే కాకుండా, వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని, యువకులకు నిద్రించేందుకు ఎక్కువ అవకాశం ఉండాలని నిర్ణయించారు.

నగర పాలనలో ఆఫ్రికన్లను శిక్షణ
పశ్చిమజర్మనీలో ఏర్పాట్లు

బెర్లిన్, జనవరి 11

పశ్చిమ జర్మనీలోని అనేక నగర పాలికలు, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా రాజ్యాల పౌరులకు 'నగరపాలక'లో శిక్షణ ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయి మ్యూనిచ్ నగర పాలక సంఘం వారు ఈ పథకానికి మార్గదర్శకం వహించి 50 మందికి శిక్షణ ఇవ్వడానికి పూనుకున్నారు టోగో, రువాండ ఉరుండి, కామరూన్ల పౌరులు ఈ శిక్షణ పొందుతారు. టోగో, కామరూ ప్రథమ ప్రపంచ సంగ్రామం కరిచే ముందు పశ్చిమ జర్మనీ వలసలు.

జార్జియా విశ్వకిళా పరిషత్తులో నీగ్రో ప్రవేశం

జార్జియా, జనవరి 10

175 ఏళ్ళ తరాతన జార్జియాలోని విద్యాలయంలో తొలిసారిగా ప్రవేశించింది, తమజాతిలో ప్రప్రథమంగా ఈ విశ్వ విద్యాలయ విద్యార్థులుగా నేడు ఇద్దరు నీగ్రో బాలజాతీయులు నమోదైనారు.

5000ల మంది శ్వేత విద్యార్థులు మౌనంగా చూస్తూండగా వీరు విద్యాలయ భవనంలో ప్రవేశించి [illegible] ట్యూషనుకు [illegible] వార్లిన్ హంటర్ (18), [illegible] హోమ్స్ (19).

జాంజిబార్ ఎన్నికలు

జాంజిబార్, జనవరి 11

ఈ నెల 17 న ప్రారంభమయి [illegible] జాంజిబార్ ఎన్నికలు [illegible] జాంజిబార్ నేషనలిస్టు పార్టీ, [illegible] పార్టీ, జాంజిబార్ [illegible] పీపుల్సుపార్టీ [illegible] పోటీ పడ్డాయి [illegible] దాదాపు [illegible] ఎన్నికలలో [illegible] గురు [illegible] మెజారిటీ [illegible] ఉన్న పార్టీ నిర్ణయం [illegible] ప్రకారం ముఖ్యమంత్రిపదవి [illegible] మంత్రివర్గంలో [illegible] సభ్యులుంటారు. మంత్రివర్గ సభ్యుల సంఖ్య, ముఖ్యమంత్రిని మీనమేషాలు నలుగురే.

ఘానా బాలికలకు లండన్‌లో శిక్షణ

అక్రా, జనవరి 11

41 మంది ఘానా బాలికలు విమానాశ్రయాలలో రిసెప్షనిస్టులుగా శిక్షణ పొందడానికి లండనుకు వెళ్తున్నారు. వీరు బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏయిర్‌వేస్ క్యాబిన్ సర్వీసెస్ ట్రెయినింగ్ స్కూలులో శిక్షణ పొందుతారు. 12 గురు బాలికలు ఇదివరకే లండనుకు చేరుకున్నారు.

సహకార శాఖ సూపర్ వైజర్ల సమావేశం
శ్రీ చంద్రశేఖరంచే ప్రారంభోత్సవం

కర్నూలు, జనవరి 10

కర్నూలు జిల్లాలోని కోఆపరేటివ్ సూపర్ వైజర్లు, ఇన్‌స్పెక్టర్ల అర్థవంతత్సరపు సమావేశాల్లో మొన్న సాయంత్రం రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ వళ్ళి కేశవరావు రిజిస్ట్రారుగారికి స్వాగతమిచ్చారు

బ్యాంకు కార్యదర్శి, శ్రీ కె శేషగిరిరావు బ్యాంకు ఉద్యోగులు పని చేస్తున్నతీరాలని వివరించారు.

ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ ముబాని సోమప్ప, మాట్లాడుతో సూపర్ వైజర్లు తమ అధీనంలో ఉన్న సంఘాల పనిని పరిశీలిస్తూ సలహాలివ్వాలన్నారు

శ్రీ కె జానికవతి రావు వందన సమర్పణ చేశారు

ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలు

హైదరాబాదు జనవరి 11

ఏకాదశాంధ్రాభ్యుదయోత్సవాలు ఈ నెల 12 నుండి 15 వరకు నిజాం కాలేజీ ఆవరణలో జరుగుతాయి 11 నాటికలను ఈ సందర్భంలో ప్రదర్శిస్తారు

చెఱకుపంట అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం
శ్రీ యల్. జి. రాజ్‌వేడ్ ప్రసంగం

షక్కర్‌నగర్, జనవరి 10

'తృతీయ ప్రణాళికలో చెరకు అభివృద్ధి పథకాలకై 12 కోట్లరూపాయలు కేటాయించారు, ఇందులో మొదటిసంవత్సరంలో 2-35 కోట్లు వెచ్చిస్తారు. ఎకరా పంటను అధికం చేయడమే యీ పథకాల ప్రధాన ఉద్దేశం. కొత్తగా నీటి పారుదల సౌకర్యం లభించిన ప్రాంతాలలో అదనంగా మరికొంత ప్రాంతంలో కూడా యీ చెఱకును పండించవచ్చు అందుకోసం కూడా కొంత కృషి జరుగుతుంది" అని చక్కెర పరిశ్రమ అభివృద్ధి మండిలి అధ్యక్షుడు శ్రీ యల్. జి. రాజ్‌వేడ్ ఐ. సి. యస్. నేడిచ్చట జరిగిన మండలి 11 వ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

ఈ మండలి సూచనపై, తృతీయ ప్రణాళికలో, స్థానిక సమస్యలపైనా, ప్రాథమిక సమస్యలపైన పరిశోధనలు జరిపేందుకు 15 లక్షలు కేటాయించినట్లు కూడా శ్రీ రాజ్‌వేడ్ అన్నారు.

చక్కెర పరిశ్రమలో సహకార ప్రక్రియవల్ల రెండవ ప్రణాళికలో మన విజయాలు సాధించామని వారన్నారు. నూతనంగా ప్రారంభమైన 58 ఫ్యాక్టరీలలోను, 38 సహకార విధానంపై ఏర్పడ్డాయనీ, ఇందులో 24 ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించి పనిసాగిస్తున్నాయనీ మొత్తం చక్కెర ఉత్పత్తిలో 12 వంతు యీ సహకార ఫ్యాక్టరీలలోనే జరుగుతున్నదని కూడా వారు విశదంచేశారు.

1959 - 60 లో 24 22 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. ఇంత ఉత్పత్తి ఇదివరకెన్నడూజరగలేదు పంట బాగా పండటంవల్ల, చెఱకు ఉత్పత్తిదార్లు ఉత్సాహంతో పండించటంవల్ల చక్కెర ఉత్పత్తి పెరిగింది

కార్మికుల వేతనాలు

కేంద్ర వేతనాల సంస్థను ప్రస్తావించి, దేశాన్ని విరు 4 మండలాలుగా విభజించారనీ, కనీస వేతనం నిపుణులు కానివని వారికి రు 60-65 మధ్య ఉండేట్లుగాను, కరువుబత్తెం ఆయా ప్రాంతాల పరిస్థితిని బట్టి ఉండేట్లుగాను నిర్ణయించారనీ అన్నారు. బోనస్, మొదలైన విషయాలలో కూడా కొన్ని సిఫారసులు చేశారనీ అన్నారు వీరి నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఎగుమతులు

ఎగుమతులను ప్రస్తావించి అమెరికాలో చక్కెర వినియోగం జాస్తిగా వున్నదనీ, అందువల్ల మన చక్కెరను అమెరికా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నదనీ అన్నారు.

లారీయజమానుల సమావేశం
సంఘంద్వారా పైర్ల సరఫరాకు విజ్ఞప్తి

పాన్నూరు, జనవరి 11

పాన్నూరు, సిరుబ్రోలు లారీల యజమానులు ఈ లేల 8 న ఇక్కడ సమావేశమై, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు,

అధ్యక్షులు - శ్రీ దాసరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు - శ్రీ సయ్యద్ అక్బర్ కార్యదర్శి శ్రీ షేక్ చిన అల్లాబాషా :-

ఈ సంఘంద్వారానే లారీ యజమానులకు నెలకు 80 బైర్లను కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలనికూడా తీర్మానించారు.

నెహ్రూతో సంప్రతింపులు
కొండ జాతుల నాయకుల తీర్మానం

బెల్లాంగ్, జనవరి 11

అస్సాంలోని కొండ ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో సంప్రదింపులు జరపాలని, షిల్లాంగులో రెండు రోజులుగా జరిగిన కొండ జాతుల నాయకుల సమావేశం తీర్మానించింది.

సవంబరు నం॥ ప్రదింపులు, సంతృప్తికరంగా లేవని, ఈ సారి కూడా అలాఅయ్యే, పక్షాన, బలమైన ఉద్యమాన్ని లేవదీయాలని, అందుకు ప్రజలందరు సంసిద్ధం కావాలని కూడా, సమావేశం. విజ్ఞప్తి చేసింది.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ వైఖరి
డిగోల్ ఉద్దేశాలు స్పష్టపడేదాకా మార్పు ఉండదు

ట్యూనిస్, జనవరి 11

అల్జీరియా విషయంలో ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ఉద్దేశాలు స్పష్టంగా తెలుసుకొనే వరకు అల్జీరియాలోని తిరుగు బాటు దార్ల తాత్కాలిక ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోదని తెలుస్తున్నది.

అల్జీరియాలో జనవాక్య సేకరణ ఫలితాలు ప్రకటితం అయినతర్వాత తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం ఇక్కడ జరిగింది తొలి రోజు సమావేశ అనంతరం ఈ విషయమై ఊహాగానాలు ప్రారంభమైనాయి.

'ఘనా' అనాథల పునరావాసం
విల్సన్ సంఘం నివేదిక

అక్రా, జనవరి 11

ఘానాలోని దాదాపు లక్షమంది అంగవైకల్య పొందిన అనాథులకు పునరావాసం కల్పించే పథకాన్ని ఘానా సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ పరిశీలిస్తోంది.

శ్రీ జి.యస్ విల్సన్ నాయకత్వాన ఏడుగురు సభ్యులతో నియమించిన పరిశీలక సంఘం దేశంలో ఉన్న అనాథల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదించింది శ్రీ విల్సన్ స్వయంగా అందుకు చేతి పరిశ్రమలు వాటిలో శిక్షణ ఇచ్చి అనాథులకు ఉద్యోగాలు కలిపించడం సాధ్యమని శ్రీ విల్సన్ అభిప్రాయం.

బ్రహ్మంభక్తుని అంబారీ ఊరేగింపు

సికిందరాబాదు, జనవరి 11

రాణిగంజ్ సమీపంలో ఉన్న లాలగుడి దేవాలయంలో గత రెండు నెల్లుగా బ్రహ్మంగారి కథాకాలక్షేపం చేస్తున్న శ్రీ స్వామిలింగ స్వామిని జనవరి 16 న భక్తులు అంబారీపై ఊరేగిస్తారు.

ఆరబ్ దేశాలలోని ఫ్రెంచి ఆస్తుల జాతీయం
ఐక్య ఆరబ్ రిపబ్లిక్ జాతీయమండలి ఆదేశం

కైరో జనవరి 10

ఫ్రాన్సుతో అరబ్‌దేశాలన్నీ తెగతెంపులు చేసుకొని, అరబ్ ప్రపంచంలోఉన్న ఫ్రెంచి ఆస్తులనన్నిటినీ జాతీయం చేయవలసినదిగా ఐక్యఅరబ్ రిపబ్లిక్ జాతీయమండలి నేడు విజ్ఞప్తిచేసింది.

అల్జీరియా యుద్ధంపట్ల అసమ్మతిగా యీచర్య తీసుకొన్నారు. అరబ్ పార్లమెంటులు, ప్రభుత్వాలు సత్వరచర్య తీసుకొనేందుకు గాను వారికి యీ తీర్మానాన్ని అందచేయవలసినదిగా స్పీకరు అన్వార్ ఎల్‌సాదత్‌కు అధికారమిచ్చారు.

ఈ క్రింది అరు అంశాలను యీ సమావేశంలో ఆమోదించారు.

(1) అరబ్‌దేశాలన్నీ ఫ్రాన్సుతో ఆర్థిక,రాజకీయ,సాంస్కృతిక సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి.

(2) తమదేశాలలోని ఫ్రెంచిదుస్తులను జాతీయంచేయాలి.

(3) అల్జీరియా స్వాతంత్ర్య పోరాటానికి ఆయుధాలు, సైనిక నిపుణులతో సహా అన్నివిధాలా సహాయం చేయాలి

(4) అరబ్‌దేశాలలోని అట్లాంటిక్ ఒడంబడిక స్థావరాలనన్నిటిని రద్దు చేసేయాలి

(5) అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించని మిత్రదేశాలన్నీ వెంటనే గుర్తించాలి.

(6) సమితి అధ్వర్యాన అల్జీరియాలో జనవాక్య సేకరణ జరగాలనే అంశాన్ని అరబ్‌దేశాలు, మిత్రదేశాలు బలపరచాలి.

ఈ తీర్మానాన్ని ఆమోదించేందుకు గాను అరబ్‌దేశాలను కోరటానికి ఒక పార్లమెంటరీ రాయబారవర్గం ఈదేశాలలో పర్యటించేందుకు, అలాంటి రాయబారివర్గాన్ని నియమించేందుకు ఆమోదించారు.

హెర్టర్, మెన్షికోవ్ చర్చలు

వాషింగ్టన్, జనవరి 10

అమెరికా విదేశాంగ మంత్రితో 40 నిముషాలసేపు లావోస్ పరిస్థితిపై రష్యా రాయబారి శ్రీ మిఖేల్ మె

వ్యష్టిరంగంలో నినూలు మిల్లులను జాతీయం చేయాలి

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాలు

నిడుబ్రోలు, జనవరి 9

మూడవ పంచవర్ష ప్రణాళికాంతమునకు మన జనసంఖ్య 49 కోట్లుగా ఉండగలదని, తలకు 17 గజాల బట్ట వినియోగం కాగలదని, 80 కోట్ల గజాల బట్ట ఎగుమతి అవుతుందని, ఈ విధంగా దేశావసరములకు మొత్తం కావలసిన బట్ట 896 కోట్ల గజాలలోనూ, కనుంగో, కార్పేశ్ కమిటీలు సూచించిన మేరకు దేశంలో వినియోగమునకు, ఎగుమతులకు కలిపి 500 కోట్ల గజాల బట్టను పవరు మగ్గాలకు ప్రత్యేకించి, మిగిలిన బట్ట ఉత్పత్తి చేమగ్గాలకు ప్రత్యేకించ వలసిందిగా ఇండియా ప్రభుత్వమును కోరుతూ, నిన్న మంగళగిరిలో సమావేశమైన ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. ఈ సమావేశమునకు ఆంధ్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇనుమర్తి రాఘవరావు గారు అధ్యక్షత వహించారు.

బట్టల మిల్లుల పోటీనుండి చేనేతను సంరక్షించుటకు గాను, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో, చేనేతకు చీరెలు, ధోవతుల ఉత్పత్తిని, కేటాయించాలని, చేనేతకు కావలసిన రంగులు, నూలు, రసాయనములు న్యాయమైన ధరలకు అందజేయాలని, చేనేత సహకారోద్యమాభివృద్ధికి, వలయు పెట్టుబడిని సమకూర్చుటకై ఈ రాష్ట్రములో చేనేత సహకార కేంద్ర బ్యాంకును వెంటనే కొల్పాలని కూడా చేనేత కాంగ్రెస్ కార్యవర్గం కోరింది.

చేనేత పరిశ్రమకు గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న పవరు మగ్గాల విస్తరణ కార్యక్రమమును, వెన్వెంటనే నిలుపుదల చేస్తూ ఎవరు మగ్గాల విస్తరణ కొరకు మూడవ పంచవర్ష ప్రణాళికలో చేనేత రంగానికి కేటాయించిన నాలుగు కోట్ల రూపాయలను చేమగ్గాల అభివృద్ధి కార్యక్రమమునకు, మాత్రమే వినియోగించాలని ఇండియా ప్రభుత్వమును కోరుతూ చేనేత కాంగ్రెస్ కార్యవర్గం మరొక తీర్మానం చేశారు.

మూడవ ప్రణాళిక ముసాయిదాపై చేనేత పరిశ్రమాభివృద్ధికి భారత చేనేత బోర్డు సిఫార్సు చేసినట్లుగా 140 కోట్ల రూపాయలు [illegible] ఇండియా [illegible] కోరుతూ మరొక తీర్మానం [illegible]. [illegible] పెరిగి పోతున్న [illegible] ధరలను అదుపులో పెట్టుటకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో, ప్రయివేటు నూలుమిల్లులను జాతీయం చేయడం ప్రారంభించాలని కూడ, చేనేత కాంగ్రెస్ కోరింది.

అమెరికాకు ఎగుమతి కాక నిలిచిపోయిన లక్షలాది రూపాయల విలువగల మద్రాస్ "బ్లీడింగ్" చేనేత వస్త్రాలను ఇండియా ప్రభుత్వం యత్నించి కొనుటకు చేసిన ఎగుమతి సంస్థ న్యాయమైన ధరకు కొని, విడుదల చేయాలని, కూడ కోరబడింది.

చేనేత పరిశ్రమాభివృద్ధికై అనేక సష్ట కష్టాల కోర్చి, యింతవరకు విరామములేక కృషి చేస్తున్న శ్రీ యుతులు భట్టా కుమారస్వామి (పెదన) అకురాల లక్ష్మయ్య (భట్టిపోలు) గుర్రం మల్లయ్య (మూచర్ల) గార్లకు 60 సంవత్సరాలు నిండినందున, చేనేత కాంగ్రెస్ సభాన త్వరలో గొప్పగా సన్మానించాలని నిర్ణయం చేయబడింది.

ఈ కార్యవర్గ సభకు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కాశిన జనవరాజు, తిప్పవిధుల రామకృష్ణ, తుమ్మలచర్ల గోపాల కృష్ణయ్య, భట్టా కుమారస్వామి, తాటి దశరథ రామయ్య, సువ్వ యల్లమందయ్య, అకుల కోటయ్య, తాళ్లకోటి వీరయ్య, నార్ని రాజవీరయ, కాశిన సూకరాజు గారలు హాజరయ్యారు.

అధికారభాషగా సింహళం

ఫెడరల్ పక్షవ్యతిరేక ప్రదర్శనలు

కొలంబో, జనవరి 10

పరిపాలనా కార్యక్రమాలన్నింటిలో సింహళభాషనే ఉపయోగించాలన్న లంక ప్రభుత్వ ఆదేశానికి నిరసనగా, ఫెడరల్ పార్టీ శాంతియుత ప్రదర్శనల్ని చేయనిశ్చయించిందని నిన్న తెలియచేసింది.

ఈనెలనుండి అధికారభాషగా ఆంగ్లాన్ని తొలగించి సింహళభాషను ప్రవేశపెట్టాలి.

త్వరలోనే సింహళ భాషను ఉపయోగించాలని ఆదేశించిన [illegible] సింహళభాషలో పరీక్షలు వ్రాయవలసి పెట్టడం [illegible] చర్చలు, తమిళాన్ని పరిపాలనలో బలవంతపెట్టడం [illegible] ప్రదర్శనలలో కంట్రోలును రద్దు పరచుతుండ కూడాను, అని శ్రీ శాస్త్రి అన్నారు.

కలకత్తా చీకటికొట్టు

ఒక పరిశీలన

చరిత్ర ప్రసిద్ధిగాంచిన కలకత్తా చీకటికొట్టు (బ్లాక్ హోల్ ఆఫ్ కలకత్తా)పై అనేక అభిప్రాయాలున్నాయి. గతవారం అలీఘర్‌లో జరిగిన భారత చారిత్రక సమావేశం 23 వ వార్షికోత్సవంలో చారిత్రక పరిశోధకులు వెల్లడించిన అంశాలు కొత్తవిషయాలను బయట పెడుతున్నాయి.

కలకత్తాకు చెందిన ప్రొఫెసర్ త్రిబినాథ్‌రే, కలకత్తా చీకటికొట్టులో 40 మంది ఇంగ్లీషువారు మాత్రమే మరణించినట్లు, 60 మందిని బంధించినట్లు వెల్లడించారు.

పూర్వం చరిత్రకారులను ఉదహరించి, హాల్వెల్ మొదట్లో యీ చీకటి కొట్టులో 160 165 మందిని నిర్బంధించిఉంటారని అంచనా వేసినట్లు ప్రొఫెసర్ అన్నారు. ఇందులో 110 మంది మరణించినట్లుకూడా ఆయన చెప్పారు. తరువాత యీ సంఖ్యను 146 - 123 కు తగ్గించు కొన్నారు. ఆయన మొదటిలేఖ ప్రకారం వారంతా యూరపియన్లు, రెండవ అంచనాప్రకారం వారిలో కొందరు నల్లవారుకూడా ఉన్నారు. నాల్గవ లేఖలో వీరిలో ఒక స్త్రీ కూడా ఉన్నట్లు చెప్పారు. గ్రేజూనియర్ హాల్వెల్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాడు. కెప్టెన్ మిల్స్‌ప్రకారం వారిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. ఇతర వర్గాల అభిప్రాయంప్రకారం కెప్టెన్ మిల్స్‌కాని, గ్రేజూనియర్ కాని యిలా బంధించినవారిలో ఉన్నట్లుతోచదు.

డ్రేక్ ప్రకారం అయుధాలుధరించి కలిగినవారు 515 మంది ఉన్నారు. వీరిలో 280 మంది యూరపియన్లు. వీరిలో నుండి 200 మంది సైనికులను, స్త్రీలను డ్రేక్‌తోడ్కొనివెళ్లారు. మిగిలిన స్త్రీలను మార్జా ఎమీర్‌బేగ్ పడవలవద్దకు తోడ్కొని వెళ్ళారు. గవర్నరు వెళ్ళిపోకముందే నల్లవారంతా పదలిపోయినట్లు కెప్టెన్ గ్రాంట్ అన్నాడు 50 మంది యూరపియన్లను యిక్కడ పోరాటంలో చంపేశారు. ఎర్రయూనిఫారంలో వున్నవారిని అనేకులను నవాబు సైనికులు చంపేశారు.

హాల్వెల్ అంచనాప్రకారం 70 మందికి గాయాలైనట్లు, అందులో 25 మంది మరణించినట్లు తెలుస్తున్నది. 56 మంది దచ్చివారు, ఒక సైనికాధికారి తప్పించుకొని పారిపోయారు. అమెరికన్లు, తదితరులతో పాటుగా 15 మంది యూరపియన్లను నవాబు విడిచి వచ్చాడు, హాల్వెల్ యిచ్చిన లెక్కల ప్రకారం 52 మంది మరణించినట్లు తెలుస్తున్నది. వీరిలో 8 మందిని అంతకుపూర్వమె చంపేశారు. కాబట్టి 44 గురే మిగిలారు. జోసఫ్ ఎమిస 40 మంది ఇంగ్లీషువారినే చీకటికొట్టో బంధించినట్లు తెలుపుతున్నారు. ప్రసిద్ధ చరిత్రకారుడు థామస్ ఖోజామి 15 మంది ఇంగ్లీషువారు ఊపిరాడక చనిపోయినట్లు తెల్పుతున్నారు. కాబట్టి ప్రొఫెసర్ రె 60 మంది ఇంగ్లీషువారిని మాత్రమే యీ కలకత్తా చీకటికొట్టో బంధించినట్లు, అందులో 40 మంది మాత్రమే మరణించినట్లు దృఢంగా విశ్వసిస్తున్నారు.

ప్రాచీన భారతదేశంలో అంతర్రాష్ట్ర సంబంధాలు

ప్రాచీన భారతదేశంలో అంతర్రాష్ట్ర సంబంధాలను గురించి ఖరగ్‌పూర్ వాస్తవ్యులైన శ్రీ డి. యస్. రావు వర్ణించారు. పూర్వం అధికారం ఎటూ మొగ్గకుండా 'మండలులు' అనేవి ఉండేవి. ఇతర ప్రాంతాలను తమప్రాంతంలో కలుపుకొనే విషయంలో ప్రాచీన భారత మేధావులకు అభిప్రాయ భేదాలుండేవి. కొందరు కలుసుకోవాలంటే కొందరు వీల్లేదని గట్టిగా వాదించేవారు. సాధ్యమైనంత వరకు యుద్ధాలను నివారించాలని రాజుకు సలహా ఇచ్చేవారు. కాని అవసరమైతే మాత్రం సైనికులకు లంచాలిచ్చో, వివాదాలు కల్పించో దీనిని సాధించేవారు.

ఓడిపోయిన రాజులపట్ల కాఠిన్యం వహించే వారుకాదు. ఆయారాజ్యాల శాసనాల విషయంలో కాని ఆచార వ్యవహారాలలోగాని జోక్యం కల్పించుకొనేవారు కాదు. గాయపడిన సైనికులకు మందులు మాకులు ఇచ్చే నయం చేసేవారు. గాయాలుమానిన తరువాత వారిని స్వేచ్ఛగా ఒదిలేసేవారు. అంతేకాని వారికి బానిసలుగా అమ్మేవారు కాదు. శాశ్వతరాయబారులను గురించి ఎక్కడా ఉదహరించలేదు. ఒకరాయబారినికనక చంపితే అరాజాతనమంత్రులతోపాటు పరకానికి పోతాడని విశ్వసించేవారు.

విశేషయుల మీద వారి ప్రవర్తన మీద ఎల్లవ్వుడూ ఒక కన్ను వేసి ఉంచి వీలైనంతవరకు వారిని గమనిస్తుండేవారు. గూఢచారులు విద్యార్థులమునుగులోను వ్యాపారస్థుల ముసుగులోను, సన్యాసుల ముసుగులోను ఉండేవారు.

నాట్య కత్తెలను జారులను గూఢచారి చర్యలకై వినియోగించే వారు. కూట యుద్ధంలో శత్రువును ఎప్పుడు పడితే అప్పుడే ఎదుర్కొవచ్చు. దేశాన్ని నాశనం చేసేవారు. అయితే శక్తి వంతులైన రాజులు తటస్థంగా ఉండేవారు. బలహీన రాజులు బలవంతులకు లోబడి కప్పం గడుతుండేవారు. ఈవిధంగా పూర్వకాలంలో భారత దేశంలో యుద్ధంవిషయంలో ఉన్నత నైతిక సూత్రాలను పాటించేది.

సిపాయి తిరుగుబాటుకు పూర్వం రాడికల్సు

బ్రిటిష్ ప్రభుత్వం వైఖరి భారత దేశంపై ఎలాంటి ప్రభావాన్ని కల్పిందో థామస్ ఆర్. మెట్కాఫ్ (న్యూఢిల్లీ) వివరించారు. ఇది 1857 పూర్వంనాటి సంగతి. తిరుగుబాటుకు రాడికల్సులోవున్న ఆత్మవిశ్వాసాన్ని సంస్కరణాభిలాషనుతుతిరుగుబాటు ఏలా నిర్మూలించి వేసిందో మెట్కాఫ్ వివరించారు. వారివున్న ఆత్మవిశ్వాసం అంతా అంతరించి పోయింది. సంస్కరణాభిలాషంతా వ్యర్థమైంది. దాని ఫలితంగా నిరుత్సాహంతో తమ భారత దేశ విధానాన్ని నిర్ణయించుకోవలసివచ్చింది. ఇందువల్ల 1858లో కొత్తరకపు కన్సర్వేటివ్ దృక్పథం, కొత్తరకపు నిరంకుశ ధోరణి ఏర్పడింది.

ఈ కొత్తరకపు దృక్పథం ఏర్పడటానికి రెండు కారణాలున్నట్లు మెట్కాఫ్ తన వాదనలో తెలియచేశాడు. ఒకటి అయోధ్య రైతుల ప్రవర్తన, రెండు కష్ట సాధించాలనే ఉద్రేకంతో జాతియుద్ధం పెరగటం వల్ల ఏర్పడిన స్వభావం.

మరాఠా రాష్ట్రంలో అధికారం

బొంబాయి ప్రొఫెసర్ ఆర్. వి. ఒటూర్కర్ మరాఠా రాష్ట్రంలో అధికారంపై మాట్లాడారు. పూర్వం అధికారం కొందరి అధీనంలో ఉండేది. అంతే కాని ఒకరి అధీనంలోనే ఉండేదికాదు. కేపలం రాజు, ఆయన మంత్రి మండలే అధికారాన్ని చలాయించేవారు కాదు. కొన్ని గ్రామాలకు కలిపి దేశముఖ్ అని ఉండేవారు. ఇతను వ్యవసాయానికంతటికి బాధ్యత వహించేవాడు. ఆయనకు కొన్ని పరిమితమైన అధికారాలుండేవి. వీటిని రాజు అంగీకరించేవాడు.

ఈ దేశముఖ్‌కు ఎంతటి గౌరవం ఉండేదంటే ఛత్రపతికి కూడా దేశముఖ్ అని పిలిపించుకొంటేబాగుండునని అనిపించేంత గౌరవం ఉండేది.

అనేక చట్టబద్ధమైన తీర్పులలో ఛత్రపతికూడా దేశముఖ్ అనే నంతకం చేసేవారు, తిరుగుబాట్ల వల్ల, యుద్ధాలవల్ల ప్రభుత్వాలు మారినా, ఆ దేశముఖ్ అధికారాలు, ఆహోదా మాత్రం అలాగే ఉండేవి. ఇది ప్రభుత్వంలో ప్రభుత్వం మాదిరిగా ఉండేది. యీ విధానాన్ని శివాజీ అంతరింప చేయటానికి ప్రయత్నించాడు. కాని శంభాజీ మరణించిన తరువాత రేగిన రాజకీయ కల్లోల సమయంలో యీవద్దతిల మళ్లీ దృఢపడిపోయింది. దేశముఖ్‌కేకాదు కొన్ని కులాలవారు కూడా ప్రభుత్వానికి అతీతంగా వుండేవారు. ప్రభుత్వాధిపత్యం నుంచి విముక్తిపొంది వీరు స్వేచ్ఛ అనుభవించేవారు. యీ విషయాన్ని ప్రొఫెసర్ ఒటూర్కర్ పోధాహరణంగా ధృవీకరించారు.

పూర్వకాలంలో పురపాలక సంఘాలు

'ప్రాచీన భారతంలో 'పౌర పరిపాలన'పై అలహాబాదు వాస్తవ్యులు డాక్టర్ ఉదయనారాయణ రాయ్ వివరించారు. ప్రాచీన భారత సాహిత్యము, చెక్కడాలవల్ల, అనేక వివరాలు తెలుస్తున్నవన్నా రాయన.

అనేక రకాల రాజోద్యోగులే కాకుండా పూర్వంకార్పొరేషన్ స్థానిక స్వపరిపాలన సంస్థలు ఉండేవి. నగర పాలనలో వాటికి అధికారాలు ఉండేవి. సాంకేతిక, రాజ్యాంగ విషయిక స్థాయిలో యీ కార్పొరేషన్లు వ్యవహరించేవి.

మేయర్ పౌరుల నడుపాయాలను గమనించేవారు. నగర పాలన కంతటికి ఆయన బాధ్యుడుగా ఉండేవాడు. కార్పొరేషన్ సభ్యులను వారి సమర్థతనుబట్టి వారి గుణగణాలను బట్టి వారికున్న విజ్ఞతనుబట్టి, ఎన్నుకునేవారు. ప్రజాసేవకై(శాంతికకర్మ) పిలుపాటుపడి ప్రజాభ్యుదయానికై (పౌష్టికకర్మ) వీరు హామీ వహించేవారు.

యీ కార్పొరేషనుకు క్రింది అధికారాలుండేవి. ప్రజా ఆరోగ్యం, నగర పారిశుధ్యం, జనాభా లెక్కల మార్కెట్టుపరిశ్రమలపై ఆధిపత్యం పన్నులు, జూదాలను పరిమితుల్లో ఉంచటం, గూఢచారి చర్యలు, ప్రమాదాలనుంచి రక్షణ, నీటి సరఫరా ధర్మాదాయ సంస్థలపై అధికారం, రోడ్లు, నగర నరిహద్దుల రక్షణ

శ్రేణి, నిగమ, పూగ ముదలైన వాటిని ప్రభుత్వం నిర్వహించేది. వారి పరిమితుల్లో వారు అధికారంవహించే వారు. న్యాయాధికారం కూడా వారికి విస్తారంగానే ఉండేది.

ఎనిమిదిరకాల వివాహాలు

పూర్వకాలంలోవున్న వివాహాలపై శ్రీ శశాంకశేఖర్ పాండ్యే ప్రసంగించారు. హిందూసంస్కారం వ్యవహారాలను తెలిసికొనేందుకు ఇది చాలా ముఖ్యమైనది. ఆరోజుల్లో వధూవరులకు ఒక కంట్రాక్టువంటి బంధం ఉండేది. అయితే దీనికి రాతపోతలేవు.

పూర్వం ఎనిమిదిరకాల వివాహాలు ఉండేవి. ఇవి బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, అసుర, గాంధర్వ, రాక్షస, పైశాచ, వీటిలో ప్రాజాపత్య, గాంధర్వ, రాక్షస, పైశాచ వివాహాలు గుప్తులకాలంలోకూడా ఉండేవి.

ఇన్నిరకాల వివాహాలు ఉండటానికి కారణాలు: భారతదేశం ఉష్ణమండలంలో ఉండటంవలన బాల బాలికలకు చిన్నతనంలోనే యుక్త వయసు వచ్చేది; అటువలె బాలుల ఆచారవ్యవహారాల నన్నిటిని, అన్ని రకాల సంప్రదాయాలను జీర్ణంచేసుకోగల హిందూమతం గుర్తించింది; ఇదొక సాంఘిక ఆచారం ఈఆచారం భారతదేశంవంటి విశాలమైన దేశంలో రకరకాలుగా ఉండేది.

వదూవరులే యీ వివాహాలను నిర్ణయించుకొనేవారు. ఒక్కొక్కప్పుడు వీరి పోషకులు నిర్ణయించే వారు. తల్లికన్నా తండ్రి ప్రధాన పాత్ర వహించేవారు. విధాతులు ఉభయుల సమ్మతిపై చేసుకోవచ్చు.

భారత సాంఘిక చరిత్రలో గుప్తయుగం స్వర్ణయుగంకాదు. స్త్రీలస్థితి అధ్వాన్నంగా ఉండేది. వారిహక్కులు పరిమితమైనవి అని శశాంక శేఖర్ అన్నారు.

తేయాకుకు ప్రజాదరణ

రాంచికి చెందిన డాక్టర్ పి. ఎస్. ఓరూ మొగలుల కాలంలో (1556-1707) ఉత్తర హిందూస్థానంలో "ప్రముఖమైన పండ్లు, పానీయాలు, సువాసనలపై" తమ ప్రసంగ వ్యాసాన్ని చదివారు. ఆధునిక భాషా సాహిత్యాన్నిగూడా ప్రస్తావించారు.

ధనవంతులైన హిందువులు, ముస్లింలు రకరకాలపండ్లు తమఆహారంలో వాడేవారు. ఇరాన్, తురానీ, కాబూల్, కాందహార్, బాల్క్, బుఖారా, సామర్ఖండ్, కాశ్మీర్‌లలో వివిధరకాలపండ్లు లభించేవి. విదేశీయాత్రికుల వ్రాతలలో వాటి నిగురించి పేర్కొన్నారు. బెంగాలీ, ఒరియా, మరాఠీ, హిందీ సాహిత్యంలో కూడా వీటినిగురించి ఉదహరించారు.

మంచినీళ్ళలో, అప్పుడప్పుడు, సువాసన ద్రవ్యాలు కలిపి సేవించే వారు. చేనంగిలో 'సర్బత్' విశేషంగా వాడేవారు.

17వ శతాబ్దం ప్రారంభంలోఉన్న తరగతుల వారిలో కాఫీ, తేయాకుల వాడకం వ్యాప్తి చెందింది. అయితే ఇవి ఫలాన అప్పుడు ఈ దేశానికి వచ్చాయని చెప్పేందుకు ఆధారాలేవీ లేవు. తేయాకుకు విశేష ప్రజాదరణ ఉన్నది. దాక్షరసం, భోగ భాగ్యాలున్న వారికి— అదీ ముద్దిలలో - ఎక్కువ వాడుకలో ఉండేది. మామూలు వ్రాడ పండ్లనుంచీ, చెరుకు గడలనుంచీ ఆరోజుల్లో సారా తయారు చేసినారు.

సఫెస్

తగాదాలకు అదిష్ఠానవర్గ అశ్రద్ధ ప్రదాన కారణం

బందరు యం. ఎల్. ఎ. అభిప్రాయం

మచిలీపట్నం, జనవరి 7

ఆంధ్ర కాంగ్రెసులో ముఖ్యతత్వాలు, ఉన్నత పదవులలో వున్నవారిపై ఆరోపణలు చేయుట-వీటన్నిటికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం వారి బలహీనత, ఉదాసీనతే కారణాలు అని, బందరు నియోజకవర్గ శాసన సభ్యులు డా॥ రాళ్ళపల్లి అచ్యుత రామయ్య గారు, నిన్న సాయంకాలం స్థానిక పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుతం పాలకవర్గం వారు, ప్రజా ప్రతినిధుల సలహాలను నిరాదరిస్తూ, తమతమ ఏజంట్ల ద్వారా పనిచేస్తున్నారు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమం సరిగా అమలు జరిగిన నాడు, యీ విధమైన కల్మషాలకు తావేలేదు అన్నారు.

బందరు పురపాలక సంఘానికి పన్నుల అప్పీళ్ళ విచారణాధికారాన్ని రద్దుచేస్తూ యీ మధ్యనే యిచ్చిన 'ప్రభుత్వము వారి' వుత్తరువు గురించి మాట్లాడుతూ, డా॥ అచ్యుత రామయ్య గారిలా అన్నారు. "పన్నుల అప్పీలు అధికారం తీసివేయటం అవసరమైన చర్య స్థానిక ప్రతినిధిలైన నామాట కూడా వినిపించుకోవటంగాని, మునిసిపాలిటీవారు తమ వాదమును వివరించుకొనే అవకాశముగాని ప్రభుత్వము వారివ్వలేదు."

జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదలను గూర్చి ప్రసంగిస్తూ, పంచవర్ష ప్రణాళికలకు దీనికి ఏమీ సంబంధంలేదనీ, ఉత్పత్తి పెరిగిన ధరలు వాటంతట అవే తగ్గగలవని అన్నారు.

యూనిటీ ఫ్రంటు వారి సంతకాల సేకరణ పత్రంపై తాము సంతకం చేసిన విషయం ప్రస్తావిస్తూ, అని శాసన సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయుటకే ననియూ, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసులో మార్పులు వచ్చాక సమావేశం జరుగలేదు కనుక, సమావేశం జరగటం అవసరమేనని అన్నారు.

"హరిజనుడి ప్రధానిగా వుండటం మంచిదే అయితే, శ్రీ సంజీవయ్య "సెంటిమెంటును" వ్యాప్తిచేస్తున్నారు. శ్రీ పళ్ళంరాజుగారు నేటి పరిస్థితులలో (వారితోకలసి పర్యటించి ప్రసంగిస్తూన్న పద్ధతి చూస్తే) నిష్పక్షపాతంగా వ్యవహరించలేదు.

ప్రస్తుతం "సహకార సేద్యం" కాంగ్రెసు పార్టీకేకాక, అన్నిపార్టీల వారికీ, రాజకీయ నినాదంగా తయారయింది. యిది ఆర్థిక విషయానికి సంబంధించినది కనుక పరస్పర సహకారం లేనిదే జయప్రదం కాదు. యిందలి కష్ట సుఖాలు వివరంగా ప్రజలలో ప్రచారం చేయాలి. విషయ సేకరణకు (ఆంధ్ర కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ) లైబ్రరీలో లిటరేచరు లేదు.

కాంగ్రెసు వ్యవస్థలలో పదవులను గూర్చి ప్రసంగిస్తూ యిలా అన్నారు. "ఎవరు ఏ పదవికి సమర్థులో అలోచించి నియమించడం జరుగుటలేదు. అనేకు తగాదాలు అనేది పదవుల పంపిణీలోనేగాని అవకాశాలలో ఏ తగాదా లేదన్నారు.

ఇకనుంచైనా ప్రజలు, విషయ పరిజ్ఞానం గలిగి, వచ్చే ఎన్నికలలో సమంఘటితమై సరియైన ప్రతినిధులను పంపేందుకు ప్రయత్నించాలన్నారు. (స్వ. వి.)

ప్రభుత్వాలకూ, ఉద్యోగులకు మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలు

:(o):

పరిష్కారానికి ప్రత్యేకసంగ నిర్మాణం ఆలోచనలోవున్నట్లు యన్.జి. జోనాయకుని ప్రకటన

మచిలీపట్నం, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘఅధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు, నిన్న ఇక్కడ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వము వారు, ఉద్యోగులసంఘములకు ప్రభుత్వము వారికి మధ్య ఉత్పన్నమయే భిన్నాభిప్రాయాలు తొలగించేందుకు గాను "రాజీయంత్రాంగం"నియమించుటకు ఆలోచిస్తున్నదనీ, అది ఆదర్శంగా పెట్టుకొని రాష్ట్రప్రభుత్వము వారు కూడా "విట్లీ కౌన్సిల్" మాదిరిగా "సంయుక్తఉద్యోగుల మండలి" నేర్పరచవలసిన అన్నారు. యింకా ఎక్కువమంది సభ్యులు గాజేరి, సంఘాన్ని బలపర్చ వలసిందిగా కోరారు.

శ్రీ శ్రీరాములు, తూర్పు కృష్ణా యన్. జి. ఓ. ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వము, తమ సంఘాన్ని తిరిగి పరిగణించినందువల్ల తరువాత కార్యక్రమాన్ని వివరించారు. యిదివరలో పరిష్కరించబడని కొన్ని కోర్కెలను గూడా, ప్రభుత్వమువారు యిప్పుడు అలోచించి చెడమని హామీయిచ్చినట్లుగా కూడా వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ యన్. జి. ఓ. ల సంఘకార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ మాట్లాడుతూ, సంఘఅధ్యక్షులు శ్రీ శ్రీరాములుగార్ని తెలిగి ఉద్యోగములో చేర్చుకుంటున్నారని తెలియచేశారు. ఆ సంగతి ఇంకా వార్త దిని సభ్యులు కరతాళ ధ్వనులు చేశారు.

శ్రీ జి. పి. రమణయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వావిలాల సోమయాజులు వందన సమర్పణ జేశారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా విజయవాడలో నాటకోత్సవాలు

విజయవాడ శ్రీ అనురాధా నాట్య మండలివారి నాటకోత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి ప్రసాదరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"జనవరి 26వ తేదిన భారత రిపబ్లిక్ దినోత్సవమునాడుఅనురాధా నాట్యమండలి ఆధ్వర్యాన నాటకోత్సవాలు ఏర్పాటు చేశాము. ఆంధ్ర ప్రదేశ శాసన మండలి ఉపాధ్యక్షులు జి. పి. రాజు గారి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పడినది. ఏర్పాట్లు చురుకుగాజరుగుతున్నాయి.

"ఈ సందర్భములో కె. వి. రామరాజుగారు రచించిన "శాక్యసింహ" నాటకాన్ని ఆంధ్ర యూనివర్సిటి రిజిస్టారు కూర్మా వేణుగోపాలస్వామి వారికి "కృతినమర్పణ" జరుగుతుంది.

"ప్రముఖ సినీనటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు సుప్రసిద్ధ ఆర్టిస్టు శ్రీ ఎ. రామచంద్రారావు గార్లకు సన్మానం షహస్‌పా మహల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది.

"ఈ సందర్భములో జరిగే సభలకు "ఆంధ్ర జ్యోతి" సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు గారు, అధ్యక్షులు గాను, టి.వి.యస్. చంద్రపతి గారు ప్రారంభకులుగాను వుండటానికి అంగీకరించారు.

రాత్రికి "శాకికసింహ" నాటకప్రదర్శనంవుంటుంది. ఈప్రదర్శనానికి కె. వి. గోపాలస్వామి గారు అధ్యక్షత వహిస్తారు. "త్రివాత్సవ" హెరంభకులుగా వుంటారు.

విజయవాడలో శ్రీ కాంత్ ఆర్ట్ థియేటర్ స్థాపన

విజయవాడలో శ్రీ కాంత్ థియేటర్స్ పేర ఒక నూతన సమాజానికి ప్రారంభోత్సవం జనవరి 1వ తేదిన జరిగిందిసభకు విజయవాడ లోని నటులు అనేకమంది హాజరు అయినారు.

నిర్వాహకులు:— దర్శకులు, శ్రీ మల్లెల రాజగోపాల థియేటర్స్ ఆశయాలను వివరించారు. విదవ ఈ క్రింది వారినికార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు :— శ్రీ తేపిర్ని అప్పారావు ఉపాధ్యక్షులు శ్రీ నోరి వెంకటనరసింహశర్మ, కార్యదర్శి పొప్పన నాగేశ్వరరావు.

సభ్యులు:— శ్రీ యుతుల దిలుంబర్రావు, డి. యస్. పాత్రుడు, ప్రత్రి శ్రీరామమూర్తి, చల్లా వెంకటేశ్వరశర్మ, కుమారి సుశీలమ్మ.

నిర్వాహకులు:— దర్శకులుగా శ్రీ మల్లెల రాజగోపాలరావు గారినిఎన్నుకొన్నారు. వారు విజయవాడలో జనవరి 24వ తేదీన "పల్లెపడుచు" నాటకాన్ని ప్రదర్శిస్తారు.

ప్రభుత్వ సైన్యాలకు పథేట్ లావోస్ దళాలకు పోరాటం

వియన్‌టియేన్, జనవరి 10

లావోస్ ప్రభుత్వ సైన్యాలకు కెప్టెన్ కాంగ్‌లీ. గాలిగుమ్మట దళాలకు ఇక్కడికి 5 మైళ్ళ దూరంలో ఉన్ని పెన్‌స్టోం గ్రామంవద్ద పోరాటము జరిగింది.

ప్రభుత్వ దళాలలో కొందరు మరణించగా 15 మందికి గాయాలైనవి. గాయపడ్డవారిని ఇక్కడి ఆస్పత్రిలోచేర్చారు. పెన్‌స్టోం గ్రామంపర్వత ప్రాంతాలకు సమీపంలోఉన్నది ఈ పర్వత ప్రాంతాలలో పథేట్ లావోస్ దళాలు, కాంగ్‌లీదళాలు స్థావరాలు ఏర్పరచుకొని ఉన్నాయి.

ఈలోపుగా సౌవన్న ఫామా ప్రభుత్వములోని ఇద్దరు మాజీ మంత్రులు సౌవన్న ఫామా వద్దకు రాయబారం వెళ్ళారు.

హామర్షెల్డు భారత పర్యటన వాయిదా

ఐక్యరాజ్య సమితి, జనవరి 11

హామర్షెల్డు న్యూయార్కు నగరానికి అనుకోకుండా తరిగి రావడంతో ఆయన కైరో, గజా, బేరుట్, బొంబాయి, న్యూఢిల్లీ పర్యటన కార్యక్రమాలు వాయిదా పడ్డట్టే.

ఈ పర్యటన కార్యక్రమాలను పునరాలోచించే విషయమై ఏలాంటి సమాచారమూ ఇక్కడ వివరణ కర్తలు ఇవ్వలేక పోతున్నారు.

లెనాలి హిందీ ప్రేమ మండల్

తెనాలి, జనవరి 9

నిన్న సాయంకాలం ప్రేమిమండలి భవనమునందు 1960 ఆగస్టు హిందీ పరీక్షలయందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతాపత్రాపదర్శనోత్సవము, దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర సంయుక్త కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారి అధ్యక్షతన జరిగింది.

ప్రారంభంలో ప్రేమిమండలి ప్రిన్సిపాల్ శ్రీ బోయపాటి నాగేశ్వరరావుగారు సభికులకు స్వాగతం పలికారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాసు కేంద్ర ప్రధానమంత్రి శ్రీ యస్. ఆర్. శాస్త్రిగారు యోగ్యతాపత్రవితరణ బరిపారు. మద్రాసు కేంద్ర సంయుక్తమంత్రి శ్రీ ఉప్పవరాజ గోపాలకృష్ణయ్యగారు ప్రసంగించారు.

సంగం జాగర్లమూడి గ్రామ వాస్తవ్యురాలు సుందర విజయకుమారికి విశారద పరీక్షలో ప్రాంతమంతటలో ప్రథమురాలిగా ఉత్తీర్ణురాలైనందుకు ప్రత్యేక బహుమతి ఈయబడింది.

తెనాలి ప్రేమిమండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎలా వివిధ తరహాలుగా హిందీ ఉద్యమం అర్థం చెసుకొనబడిందో వివరించి ప్రస్తుత పరిస్థితులలో హిందీ భవిష్యత్తు ఎలా వుంటుందో అర్థంకాని దశ ఏర్పడిందన్నారు.

శ్రీ ముదిగొండ విశ్వనాథంగారు కూడా మాట్లాడిన తదనంతరం శ్రీ బోయపాటి

'నాపై నేరారోపణలు రుజువు చేయాలి'

జాతి విద్రోహనేరం ఆరోపించిన కాంగ్రెసు నాయకులకు తారాసింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 10

తనఅరెస్టుకు పూర్వంకొందరు భాధ్యతకల కాంగ్రెసు నాయకులు తనపై చేసిన ఆరోపణల విషయం విచారణ జరిపించి, అవి రుజువు కానిచో వారిని శిక్షించాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటన చేశారు.

తనపై చేసిన ఆరోపణల స్వభావాన్ని వివరిస్తూ శ్రీ తారా సింగ్ ఇలా అన్నారు:" నేను పంజాబీ సూబాకు పాకిస్తాన్‌ను ఒరవడిగ పెట్టుకొన్నానని పీర్ కోస్లా దళం (అకాలీదళం) పంజాబీ సుబాకై దౌర్జన్యాలకు దిగుతోందని అనాయకులు ఆరోపించారు. అంతేకాక జనరల్ అయూబ్ ఈ దౌర్జన్యం. కొరకై పదివేల మందికి శిక్షణ ఇప్పిస్తాడనికూడా వారన్నారు."

శ్రీ నెహ్రూ మరణాన్తర పతేసింగ్ దీక్ష విరమణవల్ల ఏర్పడిన ఈ సౌహార్ద వాతావరణంలో తనను ఒక తిరుగుబాటు దారుగా అభివర్ణించిన ఈ ఆరోపణల నిజా నిజాలు తేలకపోతే తాను ఇతోధికంగా పురోగమించలేమని అన్నారు శ్రీ తారా సింగ్ ఈ విషయంలో స్వతంత్రులైన వ్యక్తులతో కూడిన ఒక విచారణ సంఘం నిజా నిజాలను విచారించి తప్పిదులను శిక్షించాలని కోరారు శ్రీ తారాసింగ్.

అంతకు ముందు ఇక్కడి అకాలీ ఉద్యమ కేంద్రమయిన గంజ్ గురుద్వారానికిరాగానే తారాసింగ్ జిందాబాద్" "పంజాబీ సుబా జిందాబాద్" అనే నినాదాలతో తారాసింగుకు పెద్ద జన సమూహం స్వాగతమిచ్చింది.

గురుద్వారంలోపల జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ తారాసింగ్ ఉద్యమపు రోజులలో ఢిల్లీ అకాలీలు చేసిన దౌర్జన్యాలను విమర్శించారు.

పంజాబీ సుబాకు హిందువులసహకారం

అవసరమని మాస్టర్ తారా సింగ్‌కు జయప్రకాష్‌సూచన

న్యూఢిల్లీ, జనవరి 10

పంజాబీసుబా కావాలన్న లక్ష్యం నెరవేరడానికి, ఆ లక్ష్యంలో మత భావాన్ని తొలగించడానికి హిందువుల తోడ్పాటును పొందిచటం అవసరమని సర్వోదయ నాయకుడు జయప్రకాష్ నారాయణ మాస్టర్ తారాసింగ్‌కు సూచించినట్లు తెలుస్తున్నది. మాస్టర్ తారాసింగ్ జయప్రకాశ్‌ను కలుసుకొని నేడు గంటసేపుచర్చలు జరిపారు. ఈచర్చలలో అమెరికాలోని ఇండియాలీగ్ మాజీ అధ్యక్షుడు శ్రీ జె. జె. సింగ్ కూడా పాల్గొన్నారు. జయప్రకాశ్ సూచన దృష్ట్యా మాస్టర్ తారాసింగ్ పంజాబ్‌లోని ప్రముఖ హిందూ నాయకులతో చర్చలు జరుపగలరని తెలుస్తున్నది. మతభావాన్ని ప్రదర్శించి పంజాబ్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయమని జయప్రకాశ్ ఈచర్చలలో సూచించారట.

పాకిస్తాన్‌లో తనకు లాలూపీ ఉన్నదని చేయబడ్డ ఆరోపణ తనకు ఎక్కువబాధ కలిగించినదనీ, అటువంటి అపభ్రమలను తొలగించడంలో తోడ్పడాలనీ జయప్రకాశ్‌తో ఆయన అన్నారట.

370 మంది అకాలీల విడుదల

పంజాబీ సుబా ఆందోళన సందర్భంలో శిక్షలుపడి, విచారణలో ఉండి జైళ్ళలో పెట్టబడిన 1100 మందిలో నేటిసాయంత్రం వరకు సుమారు 870 మంది అంబాలా జైలు నుంచి విడుదల చెయ్యబడ్డారు మిగిలిన వారు రేపు విడుదల కాగలరని తెలుస్తున్నది.

మరో 100 మంది అకాలీ ఖైదీలు లూధియానా జైలునుంచి విడుదల చేయబడ్డారు ఇంకా ఈ జైలులో 150 మంది అకాలీఖైదీలు వున్నారు.

అవినీతి ఉద్యోగి బర్తరఫ్

న్యూఢిల్లీ, జనవరి 10

డిపార్టుమెంటు ద్వారా జరిగిన ఒక దర్యాప్తు ఫలితంగా కలకత్తాలోని కస్టమ్సు కలెక్షను కార్యాలయంలోని ఒక రికార్డు సప్లయర్‌ను ఉద్యోగం నుంచి బర్తరఫు చేశారు

తన ఆదాయానికి మించిన ఆస్తులు అయన కూడ బెట్టినట్లు తెలిసింది ఆ ఆస్తులు ఎలా వచ్చింది అయన సంతృప్తికరంగా వివరించలేక పోయాడు

కేంద్ర హోంమంత్రిత్వశాఖ తాలూకు స్పెషల్ పోలీసు సంస్థ కలకత్తాలో వారి ఈ దర్యాప్తు చేశారు

అఖిల భారత సాంఘిక సేవకుల సభ

29 తేది కార్యవర్గం ఎన్నిక

హైదరాబాదు, జనవరి 10

అఖిలభారత సాంఘిక సేవకుల సర్వ సభ్య సమావేశం 29 తేది ఇక్కడ జరుగుతుంది. ఈ సమావేశంలో నూతన అధికార వర్గాన్ని ఎన్నుకొంటారని కార్యదర్శి శ్రీ జానకి ప్రసాద్ తెల్పుతున్నారు.

కార్యవర్గ స్థానాలకు అభ్యర్థి పత్రాలు స్వీకరించేందుకు గాను 13, 14 తేదీలలో గూడ సభ కార్యాలయం పని చేస్తుందని వారు ప్రకటించారు.

ఉద్యోగుల దరఖాస్తులు

న్యూఢిల్లీ, జనవరి 10

ఉద్యోగాలకై కేంద్ర ప్రభుత్వోద్యోగులు పెట్టుకునే దరఖాస్తులను ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక సిబ్బంది దరఖాస్తులను పైకి పంపడానికి సంబంధించిన నిబంధనలను మరింత సడలించారు.

ఎప్పటికప్పు, సర్వసాధారణంగా ఉద్యోగుల దరఖాస్తులను పైకి పంపాలి. ప్రభుత్వ శాఖల అధిపతులు "ప్రజాశ్రేయస్సు" దృష్ట్యా, ఎవరినైనా ఉద్యోగిని తమ శాఖలోనే వుంచుకోదలుచుకుంటే దానికి కట్టుదిట్టమైన వివరణ యివ్వాలి.

సాధారణంగా, ప్రతి ఉద్యోగి అర్హతయైన ఉద్యోగంలో వున్నారే, ఖయట ఉద్యోగాలకు సాలుకు ఒక సారి దరఖాస్తు పెట్టుకో వచ్చును తాత్కాలికమైన ఉద్యోగాలు చేస్తున్న వారికికూడాయిదేనిబంధనవర్తిస్తుంది.

కేంద్ర ప్రభుత్వశాఖలో ఉద్యోగాలకేగాక, రాష్ట్ర ప్రభుత్వాల, పబ్లిక్ రంగంలోని సంస్థల, ప్రభుత్వ సహాయంపొందే సంస్థలలో ఉద్యోగాలకు పెట్టుకునే దరఖాస్తులను కూడా యిదే నిబంధన వర్తిస్తుంది.

ప్రైవేటు ఉద్యోగాలు

ప్రైవేటు సంస్థలలో, ముఖ్యంగా, తన అధికారహోదాలో సంబంధంగల సంస్థలో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకునే ముందు ప్రభుత్వోద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా యివ్వాలి లేదా రిటైరుఅవాలి.

ప్రభుత్వ ఖర్చుతో సాంకేతిక లేదా వైజ్ఞానిక శిక్షణ పొందిన ప్రభుత్వోద్యోగులు ప్రైవేటు సంస్థలో ఉద్యోగం పొందినప్పుడు ఆ సొమ్మును ప్రభుత్వానికి చెల్లించాలి. ఆ శిక్షణ పూర్తిఅయిన తరువాత, యిన్ని సంవత్సరాలపాటు ప్రభుత్వోద్యోగంలో వుండాలి అంటూ పత్రంలో వుండే షరతులను కట్టుదిట్టంగా అమలు జరపాలి.

భారతదేశంలో ఖనిజాల ఉత్పత్తి పెరుగుదల

1960 జనవరి నుంచి జూనువరకు వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 10

1960 జనవరి, జూన్ నెలలమధ్య ఉత్పత్తి అయిన ఖనిజాల మొత్తం విలువ రు. 77 6 కోట్లుఅని అంచనా, 1959 లో విదేశాలలో ఉత్పత్తి అయిన ఖనిజాల విలువ రు. 70కోట్లు అని భారత గనుల సమాచారశాఖ ప్రకటించింది. పెట్రోలియం, 1940వ సంవత్సరపు అణుశక్తి చట్టంక్రింద పేర్కొన్న ఖనిజాల వివరాలు ఇందులో చేరలేదు.

సమీపకాలంలో ఈ 11 శాతం పెరుగుదలకు ముఖ్యకారణం బొగ్గు ముడిఇనుము, క్రోమైడ్, డోలామైట్, సున్నపురాయిల ఉత్పత్తి పెరగడం, బంగారానికి ధర హెచ్చడమూను.

ఢిల్లీ టోక్యోల మధ్య రేడియో టెలిటైప్

న్యూ ఢిల్లీ, జనవరి 10

ఢిల్లీ - టోక్యోలమధ్య వాతావరణానికి సంబంధించిన సమాచారాన్ని ప్రసారం చేసుకొనడానికి ఉద్దేశింపబడిన రేడియో టెలిటైప్ సంబంధానికి రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈపరికరంద్వారా ఆయన జపాన్ కమ్యూనికేషన్ల మంత్రి కోంగేకి ఒక సందేశం పంపుతూ ఉభయదేశాల మధ్య సహకారానికి ఈ ఏర్పాటు మరొక చిహ్నమని అన్నారు, ఈ ఏర్పాటువల్ల వాతావరణ సమాచారాన్ని, విజ్ఞానాన్ని పరస్పరంతెలుసుకొనడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఢిల్లీ - టోక్యోల మధ్య ఈ ఏర్పాటు పూర్తికావడంతో ఉత్తర అర్ధగోళంలో వాతావరణ సమాచారాన్ని [illegible] కొనడానికి వీలు ఏర్పడినట్లయ్యింది.

రాష్ట్రంలో ఎక్సయిజ్ మద్యనిషేధ శాఖ

ఫిబ్రవరి 1 తేదీనుంచి పని ప్రారంభం

హైదరాబాదు, జనవరి 10

మద్యపాననిషేదాన్ని అమలుపరచే పనిని పోలీసుశాఖనుంచి తొలగించి "ఎక్సైజు మద్యపాన నిషేధ శాఖ" అని పిలువబడే కొత్త శాఖకు అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుత ఎక్సైజుశాఖ యీకొత్త శాఖలో అంతర్భాగమైపోతుంది. ఈ కొత్తశాఖ ఫిబ్రవరి 1 నుంచి పని చేయనారంభిస్తుంది.

ఎక్సైజు కమీషనరును ఇకనుంచి ఎక్సైజు, మద్యపాన నిషేధపు కమీషనరుగా పిలుస్తారు. ఈ కమిషనరు రెవిన్యూబోర్డు సభ్యుడుగాను, కొత్త శాఖకు అధిపతిగాను వ్యవహరిస్తాడు తెలంగాణ ప్రాంతంలోని ఎక్సైజుశాఖ యంత్రాంగంలో ఏ విధమైనమార్పు వుండదు. ఆంధ్రప్రాంతంలోమాత్రం పరిపాలనా నిర్వహణ విషయంలో ఎక్సైజు మద్యపాన నిషేధ కమిషనరుకు చేదోడు వాదోడుగా డిప్యూటి కమిషనరు ఒకరు వుంటారు. డిప్యూటి కమిషనరు మద్యపాన నిషేధాన్ని అమలు పరచటంతోపాటు, ఏజన్సీ ప్రాంతాలతో సహా 11 ఆంధ్ర జిల్లాలలో అవశేషంగా వున్న ఎక్సైజు పనిని నిర్వర్తిస్తూవుంటారు. ఆంధ్ర ప్రాంతాలోని డిస్టిల్లరీలుకూడా వీరి అజమాయిషీ క్రిందనే ఉంటాయి. ఈ డిప్యూటి కమిషనరు కార్యస్థానం గుంటూరులో ఉంటుంది.

ఒక్కొక్క జిల్లాలో (ఆంధ్ర ప్రాంతం) వుండే సిబ్బంది ఒకజిల్లా మద్యపాన నిషేదాధికారి, ముగ్గురు సహాయక మద్యపాన నిషేదాధికార్లు, స్టేషనుకు ఒకరుచొప్పున సబ్ ఇన్‌స్పెక్టర్లు, కాపలా దళం జిల్లా మద్య నిషేదాధికారి జిల్లాలోని ఎక్సైజు మద్యపాన నిషేధానికి సంబంధించిన పనిపై అజమాయిషీ వహిస్తారు. జిల్లాలోని ముగ్గురు సహాయక మద్యపాన నిషేదాధికార్లలో ఇరువురు మద్యపాన నిషేధపు స్టేషన్ల పైనిస్పీ, మూడో అధికారి జిల్లా కాపలా దళాల పైన అజమాయిషీ చూసుకుంటారు. సహాయక అధికార్ల ముఖ్యకార్యాలయ స్థానాలకు కమీషనరు నిర్ణయిస్తారు. తాలూకాకు రెండు నిషేధపు స్టేషన్లు వుంటై. ఒక్కొక్క స్టేషన్‌లో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, ఇద్దరు వెట్టి ఆఫీసర్లు, ఏడుగురు నిషేధపు గార్డులు వుంటారు. జిల్లా కార్యాలయంలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు వెట్టిఆఫీసర్లు 18 మంది గార్డులు వుంటారు. వీరుగాక ప్రతిజిల్లా ముఖ్యకార్యస్థానంలో ఒక సబ్ ఇనస్పెక్టరు ఒక పెట్టి ఆఫీసర్, పదిమంది గార్డులు వుంటారు.

ఏజన్సీ ప్రాంతంలో ఒకడిప్యూటి అధికారి, ఒక సహాయాధికారి, 7గురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 34 మంది గార్డులు పనిచేస్తూ వుంటారు. డిస్టిల్లరీల బ్యాంచిలో ఒక డిప్యూటి అధికారి నలుగురు సహాయాధికార్లు, 8 మంది సబ్ ఇనస్పెక్టర్లు 23 మంది గార్డులు వుంటారు.

ప్రమ దళలలో పోలీసు శాఖకు, కొత్త శాఖకూ మధ్య లయజన్ ఆఫీసరుగానూ, జిల్లాలలో తాలూకాలలో కొత్తయంత్రాంగాన్ని స్థాపించటంలో కమిషనరుకు తోడ్పటుటానికిన్నీ ఒక సంవత్సరం పాటు లేక ఈ లోగానే పనిపూర్తి అయ్యేట్లయితే అంతవరకూ ఒక రిటైర్డు డిప్యూటి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ని స్పెషల్ ఆఫీసరుగా ప్రభుత్వం నియమించింది. ఈయన హైదరాబాదులో రెవిన్యూ బోర్డు (ఎక్సైజు) కార్యాలయంలో కమిషనరు క్రింద పనిచేస్తూ వుంటారు.

కర్నూలు హోటలు కార్మికుల సమ్మె

కర్నూలు జనవరి 10

బన్నుస్టాండులో ఉన్న ఒక హోటలు యజమాని తమ నౌకరును కొట్టినాడని కర్నూలు హోటలు కార్మికులందరూ, యీనెల 7 న సమ్మె చేశారు. రెండురోజులపాటు సమ్మె సాగింది. హోటళ్ళలో బోజనంచేయడానికి నెలవారీగా ముందుగనే డబ్బు యిచ్చిన చాలామందికి యీ సమ్మె ఇబ్బంది కలిగించింది రాజీ సంప్రదింపులు ఫలించి నిన్నటినుంచిమళ్ళీ హోటళ్ళన్నీ తిరిగి పనిచేస్తున్నట్లు వెలుస్తున్నది.

(స్వ. వి.)

త్యాగరాజు జన్మస్థలం కర్నూలు జిల్లాయే

కర్నూలు, జనవరి 10

త్యాగరాజు జన్మస్థలం కర్నూలు జిల్లా, కంభం తాలూకా కారగ్రామ వాసులేనని ఈ నెల 7 న ఇక్కడ దేవాలయంలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల ప్రారంభోత్సవంలో శ్రీపాది వినాకపాణి పేర్కొన్నారు.

శ్రీ శారదా సంగీత పాఠశాల బాలికలు, శ్రీ కె. యస్ [illegible] రావు [illegible] కుమారి [illegible] తాత్కాలిక [illegible] రంజకంగా [illegible]

రాష్ట్రంలో మరికొన్ని అగ్నిమాపక కేంద్రాలు

వార్షికోత్సవసభలో మంత్రి శ్రీ నరసింగరావు ప్రకటన

హైదరాబాదు, జనవరి 10

రాష్ట్రంలో ప్రస్తుతం వివిధ ప్రాంతాలలో 50 అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయనీ, వీటి సంఖ్యను ప్రభుత్వం పెంచి, అన్ని జిల్లాలలోను విరివిగాఅగ్నిమాపక కేంద్రాలు నెలకొల్పదలచినట్లు రాష్ట్ర పోలీసుశాఖా మంత్రి శ్రీ నరసింగరావు నేడు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక దళం క్రీడోత్సవాల సభకు అధ్యక్షత వహిస్తూ.అగ్నిమాపకదళానికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని వారన్నారు.

పోలీసు శాఖ నించి వేరు చేయబడిన ఈ ప్రజాసేవా శాఖకు ప్రజలు పలు విధాల రుణపడి వుంటారన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 50 అగ్నిమాపక దళం కేంద్రాలు ఉన్నాయని వీటి సంఖ్యను యింకా ఎక్కువ చేయనున్నట్లు శ్రీ నరసింగరావు వెల్లడించారు.

తర్వాత క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి గారు బహుమతులు పంచి పెట్టారు.

అగ్నిమాపక దళం రాష్ట్రాధిపతి శ్రీ శివకుమారలాల్ ఆ శాఖ కార్యకలాపాలను నివేదించారు.

అగ్నిమాపక శాఖ అదనపు డైరెక్టరు శ్రీ హుస్సేన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

హైకోర్టులో సంక్రాంతి సదస్సు

హైదరాబాదు, జనవరి 10

ఈ నెల 15 న గురువారం, సాయంత్రం 5-30 గంటలకు హైకోర్టు కల్చరల్ అసోసియేషను హాల్లో సంక్రాంతి సదస్సు జరుగుతుంది. శ్రీ ఏ. డి. వి. రెడ్డి(హైకోర్టురిజిస్ట్రారు) అధ్యక్షత వహిస్తారు. శ్రీ దాశరథి "సంక్రాంతి సాహిత్యము" అన్న విషయంపై ప్రసంగిస్తారు. శ్రీబాలాంత్రపు రజనీ కాంతరావు "సంక్రాంతి పాటలు" అన్న విషయంపై మాట్లాడతారు.

రిపబ్లిక్ దినోత్సవ దీపాలంకరణ

బహుమతుల పథకం

హైదరాబాదు, జనవరి 10

రాజధాని నగరంలో ఈ సంవత్సరం కూడ రిపబ్లిక్ దినోత్సవంనాటి రాత్రి అత్యంత వైభవంగా దీపాలంకరణ చేసిన రెండుభవనాలకు బహుమతులు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. ప్రథమ బహుమతి రు 150 లు, రెండవ బహుమతి రు. 100లు ఇస్తారు బహుమతి ఎవరి కివ్వాలో నిర్ణయించేందుకు ముగ్గురిని నిర్ణేతలుగ నియమించారు.

సికిందరాబాద్‌లో రిపబ్లిక్ పోటీలు

సికింద్రాబాద్, జనవరి 10

సికింద్రాబాద్ సాంఘిక విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడే రిపబ్లిక్ పోటీలలో ఈ క్రింది వాటికి దరఖాస్తులు స్వీకరించేగడువు ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించబడినది.

పద్య రచన, గీతాంజలి, వందేమాతరం, జనగణమణ గీతాల పఠనం, వ్యాస రచన, విచిత్ర వేష ధారణ నాట్యం, కబడ్డీ, ముగ్గులు, గాత్ర సంగీతం, వాద్య సంగీతం, వక్తృత్వం, ఏకాంకికలు మొదలైన పోటీలకు 19 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించే గడువు పొడిగించబడినది.

రైళ్ళు ఢీకొనటంవల్ల 11 గురికి గాయాలు

ఝాన్సీ, జనవరి 11

గోమో రైల్వేస్టేషనులో నిలబడివున్న రైలుబండికి ఒక సరుకులరైలు బండి ఢీకొని 11 మందికి గాయాలైనవి.

సరుకుల రైలుబండికి తగిలించివున్న 7 వేగన్లు సైడింగులో వున్న రైలుబండికి వున్న 2 పెట్టెలు బద్దలైపోయాయి.

గూడ్సుబండికి డీసెల్ ఇంజను మెయిన్‌లైనుమీదవున్న రైలుబండిని ఢీకొన్నది.

గాయపడ్డవారి సందర్శనీ ఆస్పత్రిలో సేర్చారు. వారంతా జనరల్ పసేంజరు సిబ్బందికి చెందినవారు. [illegible] అధికారులుకూడా ఉన్నారు [illegible] తనిఖీకిగాను ఇక్కడికి వచ్చారు.

నిడదవోలు సమితి మేళ

మూడురోజుల కార్యక్రమ వివరాలు

నిడదవోలు, జనవరి 10

నిడదవోలు హైస్కూలు ఆవరణలో ఈనెల 5, 6, 7 తేదీలు పంచాయితీ సమితి మేళా ఉత్సవాలు జరిగాయి.

మొదటిరోజున శ్రీ మతి పి. కె. సుందరి వతాకవందన గీతముపాడగా శ్రీ తిరుమల మునీశ్వరరావు (పంచాయితీ సమితి ఉపాధ్యక్షులు) జండా ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ పెనుగొండ కాశీవిశ్వనాథం, (పంచాయితీసమితి అధ్యక్షులు) ప్రదర్శనశాలను ప్రారంభించారు, పి శ్రీరామమూర్తి, సూర్యనారాయణమూర్తి గారలు ప్రసంగించారు.

రెండవరోజున శ్రీ బలభద్ర నరయ్య దంపతుల గోపూజానంతరం పశుప్రదర్శనము ప్రారంభమైంది

మూడవరోజున శ్రీ వై యం. సర్దార్‌ఖాన్ సమక్షాన పశువులు బండిలాగు పోటీ జరిగాయి. శ్రీ కొయ్యల మూడి వెంకన్నగారి యెద్దు 13 1/2 సెకండ్లలో ప్రథమబహుమతియున్ను శ్రీ అంగరసూరన్న గారి ఎద్దు 18 సెకండ్లలోలాగి రెండవ బహుమతి గెల్చుకున్నాయి.

శ్రీ టి. వి. రాకోవయ్య అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ యస్. సత్యనారాయణ వ్యాయామ ఆసనాలు ప్రదర్శించారు. శ్రీ భాజా నూర్‌మహమ్మద్ ఖాన్ వంటితో బరువుయెత్తి ప్రదర్శనను చేశారు.

శ్రీ ఎ. సూర్యనారాయణ (జిల్లా పశు శోభాధికారి) మాట్లాడుతూ ఒంగోలు టాతి పశువులు చాలా మంచి పనిన్ని, వాటిని ఇతరదేశస్తులుకూడా తీసుకువెళ్ళి వృద్ధిచేస్తున్నారని చెప్పారు. తరువాత శ్రీ వి. లక్ష్మణరావు (జిల్లావ్యవసాయ శాఖాధికారి) తమ వ్యవసంగములో ప్రస్తుత ప్రభుత్వమువారు ఇచ్చే మేలురకపు విత్తనాలను గ్రామస్తులు ఉపయోగించుకుని పంటను వృద్ధిచేయాలన్నారు. వ్యాక్సీనేషన్ము ప్రత్యేక వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ ఫోర్డు ఫౌండేషన్‌వారు మనప్రజాళికలకు బాగా ధనము నిచ్చారన్నారు. వీరికి తెదుళ్ళురాకుండా ప్రభుత్వమువారు ఇచ్చుమందులు పాడి పంట వృద్ధిచేయవలె నన్నారు.

అధ్యక్షులు తమ ప్రసంగములో ప్రభుత్వమువారు సహాలములో విత్తనములు, ఎరువులు వ్యవసాయదారులకు అందజేయాలని కోరారు.

శ్రీ వై యం. సర్దారుఖాను (జిల్లా కలెక్టరు) ఈ మూడురోజులలోను జరిపిన ఆటలపోటీలయందు, పాటల పోటీలయందు, ఇతర ప్రదర్శకుల పోటీలయందు గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి సందననమర్పణతో సభ ముగిసింది

చేనేత సప్తాహం

గుంటూరులో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సన్నాహాలు

గుంటూరు, జనవరి 10

జనవరి 7న గుంటూరు నర్కిల్ సహకార సంఘాలడిప్యూటి రిజిష్ట్రారు గారి ఆఫీసులో ప్రాథమిక చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది.

వచ్చే ఫిబ్రవరి నెల 5 నుండి 12 వ వరకు జరుపబడే అఖిల భారత చేనేత సప్తాహం సందర్భంలో గుంటూరులో బాలపెద్ద ఎత్తున,ఆకర్షణీయంగా ఎగ్జిబిషన్ యేర్పాటుచేసి తద్వారా చేనేతబట్టల అమ్మకాలను అభివృద్ధిచేయాలని చేనేత బట్టవాడకాన్ని పెంచేందుకు దోహదం చేయాలని తీర్మానం చేసారు. ఎగ్జిబిషన్‌లో ఇంకా చేతి పరిశ్రమలకు సంబధించిన ఇతర వస్తువులనుకూడా ఆహ్వానించాలని నిర్ణయిస్తూ ఈ యేర్పాటును చూచుటకు శ్రీ అక్కల బోసయ్య అధ్యక్షులుగా, శ్రీ ఆకురాతి ఆంజనేయులు గారు కార్యదర్శిగా ఒక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

నిజామాబాద్‌నుంచి ఇంగ్లీషు వార్తాపత్రిక

హైద్రాబాద్, జనవరి 10

లంచ గొండితనాన్ని అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక ఇంగ్లీషు వారపత్రిక యీ నెల 26 వ తేదీ నుంచి నిజామాబాదు నుంచి వెలువడుతుంది. ఈ పత్రికకు ముత్తబూ ముతెహుద్ సంపాదకులు.

రువాండా ఉరుండీ రాజు బర్తరఫ్

రౌండ్‌టేబిల్ సమావేశంలో ఆఫ్రికన్ ప్రతినిధుల అభ్యర్థన

ఆస్టెండ్ బెల్జియం, జనవరి 10

బెల్జియం ధర్మజర్తృత్వ పాలనలో ఉన్న రువాండా ఉరుండీ విషయంలో జరుగుతున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటున్న ఆఫ్రికన్ ప్రతినిధులు ఒక తీర్మానం చేస్తూ రువాండా ఉరుండీలో ఈ నెలాఖరు నాటికిశాసన సభ ఎన్నికలుజరగాలని కోరారు రువాండా ఉరుండి రాజైన 5వ కిగెరీని బర్తరఫ్ చెయ్యాలనికూడా కోరారు రువాండా-ఉరుండి రాజకీయ అంతరంగిక సమస్యలను పరిశీలించడానికి ఈ సమావేశం ఏర్పాటైనది. ఈ ప్రాంతం 1918 నుంచి బెల్జియం ధర్మకర్తృత్వ పాలనలో ఉన్నది. కాంగో పరిణామాల ఫలితంగా ఈ దేశం ప్రజలలో కూడా స్వాతంత్ర్య వాంఛ ప్రబలుతున్నది. రువాండా ఉరుండి వైశాల్యం పాలక దేశమైన బెల్జియం వైశాల్యానికి రెట్టింపు ఉన్నది.

వర్గ ప్రయోజనాలకు అతీతమైన విధానం

కెన్నెడీ హామీ

బోస్టన్, (మెసాచుసెట్స్) జనవరి 9

ఏ ప్రత్యేక వర్గం ప్రయోజనాలతోను ప్రభుత్వ విధానాన్ని ముడిపెట్టడం జరగదని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన కెన్నెడీ నిన్నరాత్రి ఒక సమావేశంలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత లాంఛనప్రాయంగా యీయన చేసిన మొదటి ప్రసంగం పై హామీని ఇచ్చారు.

దేశ స్వాతంత్ర్యం, సమగ్రతల రక్షణలు ప్రధానమనీ, ఏ వ్యక్తి ప్రయోజనంకోసం, వర్గ ప్రయోజనంకోసం ముడిపెట్టని విధానం తన ప్రధానలక్ష్యాలని ఆయనఅన్నారు.

మెసాచుసెట్స్ శాసనసభలో వత్తనం నిమిత్తం యీయన ఈప్రసంగం తయారుచేశారు.

రియర్ అడ్మిరల్ హాసన్‌కు కొత్త పదవి

ఉత్తర యూరప్ రాజ్యాల నౌకా దళాధిపతిగా నియామకం

లండన్, జనవరి 10

ఉత్తర యూరప్ నౌకా దళాధిపతిగా బ్రిటిష్ నౌకా దళానికి చెందిన రియర్ అడ్మిరల్ జె. హాసన్‌ను యూరప్‌లోని మిత్ర రాజ్యాల సర్వసేనాని జనరల్ లారిస్ నార్‌స్టడ్ నియమించారు.

రియర్ అడ్మిరల్ హాసన్ కమాండర్ గ్రహంస్థానే నియమింపబడ్డారు.

సంగీతం విశ్వజనీనం

శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ప్రసంగం

కాకినాడ, జనవరి 10

"సంగీత సారస్వతాలు విశ్వజనీనాలు,సంగీతానికి,పాశ్చ్యప్రతీచి విభేదాలు లేవు. 'శిశుర్వేత్తి పశుర్వేత్తి' అన్నారు సంగీత ప్రభావాన్ని గురించి సంగీత సాధన కష్టతరము. సంగీతాభిరుచి పరప్రసాదము. సంగీత రసాస్వాదనకు కూడా రసహృదయులు కావాలి. ఆంధ్రలో విజయనగరం కాకినాడ నగరాలు, గాన సభలను ఏర్పాటు చేసి, కర్నాటక సంగీత పరివ్యాప్తికి, పోషణకూ చిరకాలంనుంచి, పేరు ప్రఖ్యాతులార్జించుకున్నవి. చెన్న నగరంలో యీ సంగీత విద్వత్సభలవంటి సంస్థలు బహుళంగా వున్నవి. జనతలో సంగీత కళాభిరుచిని,కలిగించటానికి ఒక్కొక్క నగరంలో సంగీతసంస్థలు బహుళంగా ఉండటం అవసరం. నగరానికి ఒక్క సంగీత సంస్థ మాత్రమే ఉండాలనుకోవటం సంకుచితం" అంటూ నేడు కాకినాడ సంగీత విద్వత్ సభ ఆధ్వర్యాన జరుగుతున్న గానసభల కార్యక్రమాలకు ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య ప్రారంభోత్సవం చేస్తూ ప్రసంగించారు.

ప్రారంభోత్సవానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ బులుసు శ్రీరామమూర్తి సదస్యులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు శ్రీ రామస్వామి తమ ఉపన్యాసంలో మానవ జీవితంపై సంగీత కళకు గల ప్రభావాన్ని వివరిస్తూ నగరంలో సంగీత విద్వత్ సభవంటి సంస్థలూ యింకా స్థాపించాలని అప్పుడే సంగీతం బహుజన వ్యాప్తం అవుతుందని చెప్పారు.

హైదరాబాద్ జనవరి 10

గాంధీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యంకే. పై అన్నారీ యీ నెల 15 తేదీ సాయంత్రం 5-30 గంటలకు ప్రభుత్వ ఆయుర్వేదిక కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తారు.

దేశపారిశ్రామికాభివృద్ధికి విదేశ ఆర్థిక సహాయం

అవసరమని మద్రాసు మంత్రి ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 10

దేశ పారిశ్రామికాభివృద్ధికి విదేశాల ద్రవ్య సహాయం అవసరమని మద్రాసు ఆర్థిక విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిచ్చట అన్నారు.

రాష్ట్రంలో ప్రజాళి కాగోష్ఠులకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ విధానాలను సమర్థించారు.

భారతదేశం వంటి వెనుకబడిన బీదదేశం విదేశాలసహాయంలేకుండా పురోగమించలేదన్నారు.

అయినా ఇంకా ఇలా అన్నారు: "విదేశాల ఆధిపత్యానికి లోబడి వుండటంవలన ఆర్థికంగా దేశం వెనుకబడిపోయి వున్నమాట వాస్తవమే అయినా దీనివల్ల కొన్నిసదుపాయాలు కూడా జరగాయి, బ్రిటిష్ వారు యీదేశం వదలి వెళ్ళిపోతూ చక్కని పరిపాలనా యంత్రాన్ని మనకు అప్పగించారు. లేకపోతే కాంగోలో మాదిరిగా యీ దేశంలో కూడా అరాజకం వచ్చి వుండేది. దేశాన్ని రాజకీయంగాఒకే కేంద్రంగా ఏర్పాటు చేయటానికి దేశ సైక్యతకు, బలమైన సైన్యానికి కూడా యీ పరిపాలనాయంత్రం వుపకరించింది."

40 లక్షల విలువగల దొంగబంగారం

నిర్బంధితులకు జామీను

బొంబాయి, జనవరి 10

జనవరి 1 న 39 లక్షల 50 వేల రూపాయల విలువగల బంగారాన్ని బొంబాయికస్టమ్స్ అధికారులు పట్టుకొన్నారు. ఈ సందర్భంలో ఇజాక్ మహ్మద్, కాసిం అయూబ్, అహ్మద్ యాకూబ్ అనే ముగ్

కొలంబో పథక నిర్వహణలో భారత్‌కు 5వ అగ్రస్థానం

ఇతర దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహాయాలు అందించడంలో అగ్రరాజ్యాలతో పోటాపోటీలు

న్యూఢిల్లీ, జనవరి 11

కొలంబో పథకం క్రింద ఇతర దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహాయాలు అందించడంలో భారత దేశం అయిదవ గౌరవస్థానం అలంకరిస్తున్నది. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలు అంతకుపై నాలుగు స్థానాలలో వున్నాయి.

ఈవేళ ఇక్కడ ప్రకటితమైన కొలంబో పథక చర్చామంథలి 9వ వార్షిక (1959-60) నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి

కొలంబో పథకంలో భాగస్వాములైన దేశాలకు, ఈ పథకంక్రింద సాంకేతిక శిక్షణాసౌకర్యాలుకల్పించే 11దేశాలలో భారతదేశానికి అయిదవ అగ్రస్థానం లభించింది.

గత సంవత్సరం భారతదేశం ఒక్క నేపాలుకే రూ. 18 కోట్ల ధనసహాయం చేసింది.

కొలంబోపథకం వర్తించే ప్రాంతానికి చెలువలగల ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, న్యూజిలాండ్ బ్రిటన్ అమెరికాలు ఈ పథకానికి ఎక్కువ సహాయం చేస్తున్నాయి. ఇదే పథక ప్రాంతంలోవున్న దేశాలుగూడ పరస్పరం సహాయం చేసుకుంటున్నాయి

ప్రపంచ బ్యాంకు ఈ పథకంలోని దేశాలకు 49 అప్పులు (మొత్తం 11070 లక్షల డాలర్లు) ఇచ్చింది అందులో 6620 డాలర్లు 24 అప్పుల రూపంలో భారతదేశానికేలభించింది.

గత సంవత్సరంలో కొలంబో పథక లాభాలుపొందే దేశాల ఆర్థిక స్థితి చాలా స్పష్టంగా వుంది ఎగుమతులు పెరిగాయి. ముడి వస్తువుల ధరలు స్థిర పడ్డాయి ఆహార ధాన్యాల ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి.

1959 లో కంటె 1960 లో దిగుమతుల విలువ తగ్గింది. విదేశీ ద్రవ్య నిల్వలను భద్రం చేసుకోడానికి చాలా దేశాలు ప్రత్యేక కృషిచేశాయి. 1960 ప్రథమార్థంలో దిగుమతులు కొంచెం పెరిగినా విదేశీ ద్రవ్య నిల్వలు తరిగి పోకుండా జాగ్రత వహించడం మరో విశేషం ఇందుకు విదేశాల పెట్టుబడి ఈ పథకంలోని దేశాలకు రావడం ఎక్కువయిందనేది కూడా కారణమే.

ఉత్పత్తుల పెంపుదల

అంత క్రితపు సంవత్సరంలో కంటె 1959-60లో ఆహార ధాన్యాల ఉత్పత్తులు పెరిగాయి ఇండియా, మలయాలలో ఇనుప రాయి ఉత్పత్తి హెచ్చింది. ఇండియా, పాకిస్తాన్, ఇండోనేషియాలలో బొగ్గు ఉత్పత్తి పెరిగింది.

ముడి పెట్రోలు ఉత్పత్తులు కూడా అధికమయ్యాయి.

ఈ కొలంబో పథక రాజ్యాలలో గత సంవత్సరం పారిశ్రామికోత్పత్తులు చాలా పెరిగాయి. సిమెంటు విద్యుదుత్పత్తులకు అగ్రస్థానం లభించింది. భారతదేశంలో పారిశ్రామికోత్పత్తిఅంతర్జాతీయ సాలుకంటె11శాతం హెచ్చింది. ఇతరదేశాలన్నింటి కంటె ఎక్కువ విద్యుచ్ఛక్తిని భారతదేశం ఉత్పత్తి చేసింది.

భవిష్యత్తులో

ఈ దేశాలు పెట్టుబడి, ఉత్పత్తులలో గణనీయమైన అభివృద్ధిని సాధించినా, జాతీయాదాయం, వ్యక్తి ఆదాయ ప్రమాణాలు తక్కువగానే వుండి పోవడం గమనించవలసిన అంశం అయితే, ఇది నిరాశ పడవలసిన లక్షణంకాదు విజయ సాధనకు అడ్డు దోవలుండవు

ఆర్థిక సుస్థిరతను సాధించడానికి పొదుపు ఉద్యమములను విస్తృతం చెయ్యాలి, అభివృద్ధి కార్యక్రమాలకు మూలధనాన్ని పెంచాలి. ద్రవ్యోల్బణాన్ని ప్రకృతి వైపరీత్యాలనూ ఎదుర్కోడానికి సిద్ధంగా వుండాలి.

సాంకేతిజ్ఞులు, పెట్టుబడులు ఏదేశంలోను తగినంతగా లభించక పోవడం మరొక ముఖ్య విశేషం, ద్రవ్యనిల్వలు, ఋణాలు తీర్చడం-ఈ రెండు అనిర్దిష్టంగా, అస్వస్థంగా వుండడం మరోలోపం వీటిని పరిష్కరించుకోడానికి క్రమబద్ధము, వాస్తవికవునాలుదు గల ప్రణాళికలను, కార్య క్రమాలను అమలు పరచవలసి వుంది.

నేపాల్ పరిణామం అభివృద్ధి నిరోధకం

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభ వ్యాఖ్యానం

కోయంబత్తూరు, జనవరి 11

"నేపాల్ రాజు పార్లమెంటును రద్దుచేయడం, మంత్రి వర్గాన్ని తొలగించడం, రాజకీయ పక్షాలను నిషేధించడం మొదలైన పరిణామాలన్నీ అభివృద్ధి నిరోధకాలు. ఈ స్థితి పట్ల మా ఆందోళన వెల్లడిస్తున్నా"మని 26వ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నేడు తీర్మానించింది.

"నేపాల్ రాజు ప్రజాసామ్యానికి విరోధిగా వ్యవహరించారు. కనుక కార్మికలోకం భారతదేశంలో కూడ ప్రజాస్వామిక విరోధులు తలెత్తకుండా అప్రమత్తులై ఉండాలని ఈ తీర్మానం హెచ్చరించింది.

ఈ సంవు సమావేశాలు రేపటితో ముగుస్తాయి. ఈ వేళ ఈ మహాసభ చేసిన ఒక తీర్మానంలో "చైనా, మంగోలియాలకు ఐక్యరాజ్య సమితిలో వెంటనే సభ్యత్వం ఇవ్వా"లని ఉద్ఘాటించారు.

లావోస్ సమస్యపై మరొక తీర్మానం చేస్తూ" అంతర్జాతీయ వర్తకేక సంమాన్ని వెంటనే సమావేశపరచాలి, ఇందుకు భారతదేశం ఎక్కువ ప్రాధ్యత వహించాలి. అమెరికా, దక్షిణ వియత్నాం, తాయిలాండులు పైనిక జోక్యం విరమించాలి" అని కోరారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షత విధానాన్ని వెంటనే, జోహెన్‌స్బర్గ్‌ను విముక్తుల చేయాలని కూడా ఈ సభ తీర్మానాలు చేసింది.

శ్రీ కోయిరాలా విధానానికి కమ్యూనిస్టు మద్దతు

వియన్నా, జనవరి 11

'సోవరిన్ సిస్టమ్ ఆఫ్ స్టేట్' అనే [illegible] నేపాలు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ప్రసాద్‌దేవ్ నేపాలు రాజకీయాలపై రాసిన వ్యాసం రష్యన్ భాషలో ప్రచురితమైంది. ఈ వ్యాసంలో ఈయన కోయిరాలా ప్రభుత్వాన్ని సమర్థించారు.

ప్రభుత్వంలో రాజవంశీయుల అధికారాన్ని విఫలం చేయడం, దేశంనుండి విదేశీఏజంట్లను తరిమివేయడం, ప్రభుత్వంలోని మితవాద పక్షాలను వారు సామ్రాజ్యవాదులతో చేతులు కలిపి అనుసరిస్తున్న విధానాలను ఎదుర్కోవడం, ఈ మధ్య ఏర్పడిన (డిసెంబరులో రద్దయిన) పార్లమెంటును బలపరచటం, భూస్వామ్య వర్గాలను పూర్తిగా రూపుమాపి జాతీయ పరిశ్రమాభివృద్ధికి కృషి చేయడం నేపాలు కమ్యూనిస్టుపార్టీ విధానాలుగా ఈయన చిత్రించారు.

'విదేశీ ఏజంట్లు' 'సామ్రాజ్యవాదులు'అనే మాటలను అమెరికన్లకు బదులుగా ఈయన వాడారు నేపాలులో ఏదో ఒకవిధంగా తమ ప్రాబల్యాన్ని సమకూర్చుకోటానికి వీరు రకరకాల ఎత్తులు వేస్తున్నారని శ్రీ అధికారి ఆరోపించారు.

ఇనుపరాయి ఎగుమతి రాష్ట్రప్రగతికి భంగకరంకాదు

—:(o):—

పరిశ్రమల శాఖవివరణకర్త స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 11

ఖమ్మం, కృష్ణాజిల్లాలలోని ఇనుపరాయి ఎగుమతి కోసం టెండర్లు కోరుతూ ప్రభుత్వం చేసిన ప్రకటన రాష్ట్ర ప్రయోజనాలకు ఏవిధంగానూ భంగకారి కాదని పరిశ్రమలశాఖ వివరణకర్త ఒకరు తెలియజేశారు.

దీనివల్ల రాష్ట్రంలో దుక్కు ఇనుము ఫ్యాక్టరీని నెలకొల్పే పథకానికి అటంకం కలుగుతుందనే భయనందేహాలకు ఆధారం లేదని, రాష్ట్రంలో లభించగల మొత్తం 80 లక్షల టన్నుల ఇనుపరాయిలో పది లక్షల టన్నుల ఇనుపరాయిని మాత్రమే ఎగుమతి చేసే తలంపు ఉన్నదని ఆయన అన్నారు.

టెండర్లను దాఖలు చేసుకోడానికి ప్రభుత్వం విధించిన నిబంధనలను కూడా ఆయన సమర్థించారు టెండర్లను దాఖలు చేసుకునే వారికి, ఈ పనిలో తగిన అనుభవం ఉన్నదని ప్రభుత్వానికి సంతృప్తికలిగే విధంగా ఆ నిబంధనలున్నాయని ఆయన అన్నారు.

శాసనసభ సభ్యుడు శ్రీ రాజేశ్వరరావు విమర్శ

హైదరాబాద్, జనవరి 11

రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు ఇలా వ్యాఖ్యానిస్తున్నారు

జగ్గయ్యపేట ఏరియాలోని గంధ్రాయిగ్రామంలో గల రిజర్వు ఫారెస్టు ఏరియా సుమారు 800 ఎకరాల్లో గల యినుపరాతిని విదేశాలకు ఎగుమతి చేసుకునేనిమిత్తం ప్రయివేటు వ్యక్తులకు టెండర్లద్వారా యిచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వినుట ఆశ్చర్యంగా వున్నది పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో, కనీసం ముడి ఖనిజాలు విశేషంగా లభించే ప్రాంతాలలో నైనా చిన్న చిన్న మధ్యతరగతి పరిశ్రమలను నెలకొల్పి ప్రజలకు ఉద్యోగ, జీవనాధారాలు కల్పించవలెనని ఎంతోకాలంనుండి ఆందోళన జరుగుతునేవుంది. శ్రీ సంజీవరెడ్డిగారి ప్రయత్నానికి, అప్పటి గవర్నరుగారైన శ్రీప్రకాశగారుకూడా, ముడియినుమును తయారుచేసే ఫ్యాక్టరీని స్థాపించవలసినదిగా పలహారించారనికూడా తెలియుచున్నది అప్పటిలో మన ముఖ్యమంత్రిగారు కూడా ఒకమంత్రిగావున్నారు తాను మంత్రిగానుండగా, శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారుకూడా, ప్రభుత్వమే ఒక మధ్యతరగతి ముడియినుము కర్మాగారాన్ని స్థాపించుటకు ఆలోచిస్తుందని ప్రకటనచేసారు మన ముఖ్యమంత్రి సంజీవయ్యగారుకూడా గత డిసెంబరు అబరువారంలో యిలాంటి ప్రకటనే చేశారు.

ప్రయివేటురంగంలో స్థాపింపబడే పరిశ్రమలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహ మివ్వగలదని చేసిన ప్రభుత్వ ప్రకటన ననుసరించి కొంతమంది వ్యక్తులు. యీగంధ్రాయి సమీపంలోనే తాము ఒక దుక్కు యినుము ఫ్యాక్టరీని నిర్మించుకొనుటకు పై సభ్యులకు అర్జీలు పెట్టుకున్నట్లున్ను, ఆ అర్జీలను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం వద్దనుండి సంజాయిషీలుకూడా వచ్చినట్లు తెలియుచున్నది ఇది యిలావుండగా, ఈలోపుగా, టెండర్లను పిలిచి, కొన్ని కోట్ల విలువజేసే యినుపరాతిని, కొందరి వ్యక్తుల ప్రోత్సాహంవల్ల, యితర దేశాలకు ఎగుమతినిమిత్తము లైసెన్సులను జారీచేయడానికి ప్రభుత్వం నిర్ణయించుట శోచనీయం.

మన పొరుగురాష్ట్రమైన మద్రాసు రాష్ట్రంలోని సేలం, క్రిష్ణగిరిలో రెండు ముడియినుముఫ్యాక్టరీలకు లైసెన్సులను యిచ్చినట్లును, ఆఫ్యాక్టరీలు నిర్మాణదశలో వున్నట్లును తెలియుచున్నది ఇలాంటి పరిస్థితులను, నేడు ప్రభుత్వం సంకల్పించిన యీ చర్య యీ ప్రాంతీయప్రజలలో తీవ్ర ఆందోళన అపోహలకు దారి తీసింది

ప్రభుత్వం తమ యీ చర్యను రాష్ట్ర అవసరాలదృష్ట్యా పునరాలోచించి, యీ యినుపరాయి యీ రాష్ట్రంలోనే ఉపయోగపడునట్లు చేయకపోతే, రాష్ట్రప్రభుత్వం ముమ్మందు క్లిష్టసమస్యలనుఎదుర్కోవలసి వస్తుంది. ఏమైనా ప్రభుత్వం యీ చర్యవల్ల, తాము ఏలాంటి అపోహలకు, ఆందోళనలకు తావు యివ్వకుండా. దుర్నీతికి లోబడక, వ్యవహరించగలరని ఆశిస్తున్నాను.

పురపాలక సంఘానికి నలభైలక్షల విరాళం

—:(o):—

నిలిపివేసిన దాన్ని పునరుద్ధరించవలసిందని ముఖ్యమంత్రి వద్దకు మేయరు రాయబారం

హైదరాబాదు, జనవరి 11

పురపాలక సంఘానికి గత రెండు సంవత్సరాల నుండి నిలిపివేసిన రు.40 లక్షలవిరాళాన్ని పునరుద్ధరించాలనిఅభ్యర్థించడానికి పురపాలక సంఘం మేయరు శ్రీ మేధ్రకాశ దుసాజీ నాయకత్వాన ఒక రాయబార వర్గం ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలుసుకుంటుంది. ఈ రాయబార వర్గంలో డిప్యూటీ మేయరు, కమిషనరు, స్థాయీ సంఘం అధ్యక్షులు ఉంటారు.

పురపాలక సంఘంస్థాయీ సంఘం ఈ విషయమై ఇదివరకే ఒక తీర్మానాన్ని ఆమోదించి. ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డిని కలుసుకుని పురపాలక సంఘం ఆర్థిక పరిస్థితులను వివరించారు.

హైదరాబాదు పురపాలక సంఘానికి సాధారణ ఖర్చులకోసం రు. 10, 20,000లు వార్షిక విరాళం మంజూరు చేసింది. ఇవిగాక మురుగు కాల్వల నిర్వహణకు, వేతన సంఘం సిఫారసుల మూలంగా సిబ్బందికి కడుపు ఖర్చాలు, సిటీ అలవెన్సులు చెల్లించడానికి మరో ఇరవై లక్షల రూపాయల విరాళం ప్రభుత్వం ఇస్తున్నది.

పురపాలక సంఘం, ప్రభుత్వం వేసిన సర్చార్జీలకుగాను, ప్రభుత్వానికి తమ ఆదాయంలో పన్నెండు వందల శాతం అంటే దాదాపు రు. 14 లక్షలు చెల్లిస్తుంది.

సంజీవరెడ్డి మంత్రి వర్గం పురపాలక సంఘానికిచ్చే ఈ విరాళాలను నిలిపివేసి, పురపాలక సంఘంవారు తమ ఖర్చులకు సరిపోయే ఆదాయ మార్గాలను తామే చూసుకుని స్వయం సమృద్ధులు కావాలని కోరింది.

హైదరాబాదు. సికిందరాబాదు నగరాలను సంలీనం చేసిం తర్వాత హైదరాబాదు పురపాలక సంఘం ఈ సంవత్సరానికి రు. 1, 28, 80, 050 లు మంజూరు చేసింది ఈ బడ్జెటు గత సంవత్సరం బడ్జెటు కంటే పది లక్షలు ఎక్కువ

పురపాలక సంఘం విధించబోయే ఆస్తిపన్ను చాలామంది ధనికులకు వర్తించడంలేదు నిజాంనవాబు తమ ఆస్తిపై రు. 50 వేలు మాత్రమే చెల్లిస్తారు.

రాజధానిగా కర్నూలును అభివృద్ధిచేయడానికి కేటాయించినమొత్తంలో మిగిలిన రెండుకోట్లనుండి హైదరాబాదు నగరాన్ని సుందర నగరంగా రూపుదిద్దడానికి పురపాలక సంఘానికి కోటి రూపాయలు మంజూరుచేయాలనికూడా ఈరాయబార వర్గం ముఖ్యమంత్రిని కోరుతారు

మద్రాసు మహారాష్ట్ర పశ్చిమ బెంగాలు ప్రభుత్వాలు తమ పురపాలక సంఘాలకు 18 నుండి 80 లక్షలదాక విరాళాలిస్తున్నాయి

కాళిదాస సాహిత్య గోష్ఠి

హైదరాబాదు, జనవరి 11

ఉస్మానియా విశ్వకళా పరిషత్తు ఆర్ట్సుకామర్సు కళాశాల సంస్కృత విద్యార్థి సంఘం ఆధ్వర్యాన నిన్న "కాళిదాస సాహిత్య గోష్ఠి" జరిగింది.

విశ్వకళాపరిషత్తు సంస్కృత భాషా అధ్యక్షులు డాక్టర్ అర్కేంద్ర శర్మ అధ్యక్షత వహించారు.

కుమారి కమల శ్రీయుతులు బి.జి శుక్ల ప్రభృతులు ప్రసంగవ్యాసాలు చదివారు.

మహబూబాబాద్, జనవరి 11

మహబూబాబాద్. కొత్తగూడెం నర్కిలల ఎక్సయిజ్ శాఖ అధికారులు, ఇల్లందు తాలూకా చర్ల గూడెం పోచారం గ్రామాలలో దాడి చేసి అనేక కావుపారా కేసులను పట్టుకున్నారు.

రైతులనుంచి స్వాధీనం చేసుకున్న భూమి ఉచితంగా వ్యక్తులకు మంజూరు

కర్నూలు, జనవరి 10

ఇక్కడ ఆంధ్రరాష్ట్ర రాజధాని ఏర్పాటు సందర్భంలో ప్రభుత్వం ఉద్యోగులకు ఇళ్ళు కట్టించే నిమిత్తం రైతులనుంచి ఎకరా 1,500 రూపాయిల వంతున కొంతభూమిని స్వాధీనంచేసుకున్నారు. ఈ విధంగా స్వాధీనం చేసుకున్న భూమిలో కొంత 'సి' క్యాంపు పక్కన ఖాళీగావుంది. ప్రభుత్వానికి ఈఖాళీస్థలంలో ఇంకా భవనాలు కట్టించే ఆలోచన లేదు ఆ భూమిని స్వంతదారులకు తిరిగి ఇస్తే వారు మొదట అమ్మిన ధరకు తిరిగి తీసుకునేందుకు సిద్ధంగా వున్నారు. అలా చేయడమే న్యాయం కూడా. కాని రాష్ట్ర ప్రభుత్వం ఈ భూమిని ఉచితంగా ఇద్దరు, ముగ్గురు వ్యక్తులకు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వానికి ఆ భూమి అవసరంలేనప్పుడు, ఎవర్నుంచి అయితే పేకరించారో వారికే మొదటి ధరకు ఇచ్చివేయాలనే నిబంధన ఒకటి వుందనీ, అందుకు భిన్నంగా, అధికారుల సలహాకు విరుద్ధంగా ఈ భూమిని వ్యక్తులకు ఇచ్చివేయడంవల్ల ఇక్కడ ప్రజల్లో చాలా అసంతృప్తి ఏర్పడింది. ఇందువల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుందో తెలీదు. కాని యీ ఆరేడు సంవత్సరాల్లోనూ అక్కడ భూమి ధరబాగా పెరిగింది. యీ భూమిని ప్రభుత్వం వదులుకోదలిస్తే మొదటి యజమానులు తీసుకుంటారో లేదో విచారించి, వారవసరం లేదంటే వేలం వేయించి యుండవలసిందని, అలా చేయక ప్రభుత్వం యీ ఇళ్ళ స్థలాన్ని అనుచితంగా మంజూరు చేయటం న్యాయంగా లేదని, మొదటి యజమానులకు అన్యాయం చేసినట్లు అవుతుందని అంటున్నారు దీనిపై న్యాయస్థానం అభిప్రాయం తెలుసుకోవాలని కొందరు హస్తాములు ఆలోచనలు చేస్తునట్లు తెలుస్తున్నది

అట్లాంటా విద్యాలయంలో నీగ్రోలకు తొలిసారిగా ప్రవేశం

అట్లాంటా, జనవరి 11

175 సంవత్సరాల క్రితం స్థాపితమైన జార్జియా విశ్వకళా పరిషత్తుకు చెందిన ఇచటి విద్యాలయంలో మొట్టమొదటి సారిగా ఇద్దరు నీగ్రో విద్యార్థులకు ప్రవేశం లభించింది.

మిస్ చార్లెస్ హంటర్ (18 సం॥) మిస్టర్ హామిల్టన్ హెచ్‌ఎస్ (19 సం॥) అనే నీగ్రో లిద్దరూ నిన్న విద్యాలయంలోకి వెళ్ళగానే, 500 మంది శ్వేత విద్యార్థులు మౌనంగా చూస్తూ నిలుచున్నారు.

అయితే ఆ నీగ్రో విద్యార్థులిరువురూ శ్వేతజాతీయులు దురహంకార జార్జ్ వాలస్ పూనుకుంటారనే భయంతో, వెనుకదోవగుండా విద్యాలయంలో ప్రవేశించింది. తమ వంతు జీతాలు చెల్లించి వెళ్ళిపోయారు. ఈ వేళనుంచి తరగతులకు హాజరు కాగలరు.

హూమ్స్‌తన ఇంటివద్దనుంచేవచ్చి పరీక్షవేళ చదువుకుంటాడు హంటర్ మాత్రం విద్యాలయ వసతి గృహంలోనే వుండడానికి ఏర్పాటు చేసుకుంటున్నది.

అయితే శ్వేత విద్యాలయాలలో నీగ్రోలకు ప్రవేశ మివ్వరాదనే అర్జీలపై న్యాయస్థానాలలో యుద్ధం జరుగుతూనేవుంది. నిన్నను అనేక వేల మంది శ్వేత విద్యార్థులు నీగ్రోల ప్రవేశానికి నిరసనగా ఊరేగింపులు, నినాదాలు చేశారు కూడాను. అవసరమైతే నిశ్వకళాపరిషత్తునే మూసివేయిస్తామని కొందరంటున్నారు.

ప్రతిపక్షావతరణకు మంత్రివర్గ వర్గతత్వమే కారణమని ఆరోపణ

కాంగ్రెసు పక్షాన్ని సమావేశపరచడంలో తప్పేలేదని మాజీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 11

కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యానికి, సమర్థతకు, ఏకీభావానికి మంత్రి వర్గీయులు ప్రతిబంధకం కల్పిస్తూ, వర్గ తత్వంతో వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆరోపించారు.

మంత్రి వర్గీయుల వర్గతత్వ వ్యవహారాల వల్ల, అకస్మాత్తుగా వారికి ప్రతిపక్షం ఏర్పడిందని శ్రీ సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

ఆయన ఇలా అన్నారు:

"మంత్రివర్గీయుల వ్యవహారాలతో ఏకీభవించని కాంగ్రెస్ వాదులు. అధిష్ఠాన వర్గానికి రాష్ట్రంలోని పరిస్థితిపై స్పష్టంగా వివరించారు

"కాంగ్రెస్ శాసనసభా పక్షంలోని సభ్యులకు, శాసన సభలోని కాంగ్రెస్ సభ్యులను సమావేశపరచ వలసిందిగా పార్టీ నాయకుడినికోరే అధికారమున్నది.

"కాంగ్రెస్ కార్యవర్గాన్ని, వర్గతత్వంతో నిర్మించినందుకు అనేకమంది కాంగ్రెస్ వాదులకు అశాభంగం, నిరుత్సాహం కలిగింది దీని ఫలితంగా వారు పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించి కోరుతున్నారు."

ఈ శాసన సభ్యులు అందచేసిన తీర్మానాన్ని ప్రస్తావించి, పార్టీ సమావేశం అవశ్యకతను గురించి, వర్గతత్వం మీద ఆధారపడిన కార్యవర్గం రద్దును గురించి స్పష్టంగా ఆ తీర్మానంలో ఉన్నదన్నారు.

శాసనసభచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నాయకుడు, సభలోని యావన్మంది అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహించాలే కాని, ఏదో ఒక వర్గానికి అంటిపెట్టుకుని ఉండకూడదన్నారు శ్రీ సుబ్బారెడ్డి దీనిని సంతకాల ఉద్యమం అని పిలవడంతప్పు అని ఈ పదాన్ని కావాలని బుద్ధిపూర్వకంగా మంత్రి వర్గీయులు వాడుతున్నారని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. మంత్రి వర్గీయులు అటు కాంగ్రెసు వంపలోను ఇటు పరిపాలనా వ్యవహారాలలోను వర్గతత్వంతో వ్యవహరిస్తూ ఉండంవల్ల ఇతరులు తమ భావాలను అప్పుడప్పుడు స్పష్టంగా వెల్లడించ వలసి వచ్చిందని కూడా వారన్నారు. వీరంతా కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారనటం తప్పు పైగా ఈ మంత్రి వర్గీయులే కాంగ్రెస్‌లో ఐక్యమత్యానికి, సమర్థతకు, విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారనీ. శ్రీ సుబ్బారెడ్డి ఆరోపించారు.

మంత్రి వర్గీయుల చర్యలవల్లనే వ్యతిపక్షం అకస్మాత్తుగా ఉద్భవించింది.

తమ చర్యలను కప్పి పుచ్చుకోటానికి మంత్రి వర్గీయులు అనేక రకాల ప్రచారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి వ్యతిరేక వర్గం ఏర్పాటు చేస్తున్నారని అంటున్నారు. అధిక సంఖ్యాకులు శాసనసభ కాంగ్రెస్ పక్ష సమావేశాన్ని కోరుతుంటే దానిని సంతకాల ఉద్యమం అంటున్నారు. నిజం విలకడవిదాగని బయట పడదన్నాడు శ్రీ సుబ్బారెడ్డి

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అభిప్రాయాలను తెలుసుకొనేందుకు యీ క్రింది వాక్యాలను కాంగ్రెస్ కార్యదర్శుల నివేదిక నుంచి శ్రీసుబ్బారెడ్డి ఉదహరించారు.

"బాలుగు వెలలయిన [illegible] మునుపే, మంత్రివర్గ కార్యకలాపాలకు విఘాతం కలిగే వని జరిగితే మంత్రి మండలి సమాలోచనం లాంఛనంగా ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి శ్రీ సుబ్బారెడ్డి తోడ్పడ చేయకూడదని నోటిలో పెట్టుకుదానికి వ్యతిరేకంగా వ్యక్తపరించినందుకు శ్రీ సుబ్బారెడ్డికీ - శ్రీ సంజీవయ్యకు మధ్య విభేదాలేర్పడ్డాయి సంజీవయ్యకు, కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ సుబ్బారెడ్డికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను మే 30 సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ బోర్డు చర్చించింది. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు శ్రీ సుబ్బారెడ్డి మంత్రి వర్గంలో పనిచేయడమా చేయకపోవడమా అనే సమస్యకు సంబంధించినవి ఆ పరిస్థితులలో తనపుతోచినవిధంగా చేసేందుకు శ్రీ సంజీవయ్యకు అధికారమిస్తూ పార్లమెంటరీబోర్డు తీర్మానించింది. అంతకు పూర్వమే శ్రీ సుబ్బారెడ్డి తనకు కాంగ్రెసు అధ్యక్షునికి పంపిన రాజీనామాను శ్రీ సంజీవయ్య ఆమోదించారు. ఈ సంఘటన ప్రజలలో సదభిప్రాయాన్ని కల్పించలేదు. దీనివల్ల కాంగ్రెసు సంస్థకూడా బలపడదు."

నానగెజెటెడ్ ఉద్యోగుల కోర్కెలు

ప్రభుత్వానికి పశ్చిమ కృష్ణా సంఘం విజ్ఞప్తి

—:(o):—

విజయవాడ, జనవరి 10

పశ్చిమ కృష్ణా జిల్లా నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం గత ఆదివారం శ్రీ ఎం. చంద్రమౌళి అధ్యక్షతను సమావేశమై, ఎన్.జి.ఓ. సంఘాన్ని గుర్తించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, తమ మిగిలిన కోర్కెలను కూడా సానుభూతితో పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ ఎస్ జి.ఓ సంఘ అధ్యక్షుడు ఎ జి.శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు, జి బి. రాజారావు, జి సాంబశివరావు, కె. సింహాచలంకార్యదర్శి శ్రీ సత్యనారాయణల పైనున్న కేసులను ఉపసంహరించుకొన్నందుకు, ప్రభుత్వాన్ని అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి ఓ. సంఘ అభ్యుదయానికి కారకులైన, శ్రీయుతులు ఎస్. కృష్ణ, శ్రీరాములు, జి బి. రాజారావులను అభినందిస్తూ తీర్మానించారు.

కృష్ణా జిల్లా ఎన్ జి ఓ. సంఘ వార్షికోత్సవాన్ని ఫిబ్రవరిలో జరపాలని తీర్మానించి, ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ కె సింహాచలం, శ్రీ డి. రామచంద్రరావులను ఎన్నుకొన్నారు.

మరో తీర్మానంలో ఎన్. జి ఓ. ల ఇతర కోర్కెలను కూడా తీర్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఉదయపూర్ రైలుస్టేషను

దుంగర్‌పూర్, జనవరి 12

కేంద్రప్రభుత్వ రైల్వే మంత్రి శ్రీ జగజీవనరాం ఈవేళ ఉదయపూర్ రైలుస్టేషను నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.

భార్యలు ఉద్యోగాలు చేస్తే భర్తలు ఇంటి పనులు చేస్తున్నారు

లండన్, జనవరి 11

తమ భార్యలు ఉద్యోగాలు చేస్తున్న చాలా మంది భర్తలకు ఇంటి పనులు చేయడం అలవాటు అయింది. బట్టలుతకడం, ఇండ్లు అలుకోవడం మొదలైన పనులు భర్తలు కూడా చేస్తున్నారు.

4000ల మంది స్త్రీ కార్మికులు పని చేస్తున్న ఒక బిస్కట్టు ఫ్యాక్టరీ పరిశీలన వల్ల ఈ విషయం తేలింది.

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్సు, శాస్త్రీయ పరిశోధనా విభాగం వారు 'పెళ్ళి చేసుకున్న ఇల్లాండ్రు ఉద్యోగాలు ఎందుకు చేస్తారు?' అనే విషయాన్ని తేల్చుకోడానికి ఈ పరిశీలన జరిపారు. 'ఇల్లాండ్రు ఉద్యోగాలుచేయడంవల్ల వారికుటుంబాలూ, వారు పనిచేసే సంస్థలు ఎదుర్కొనవలసివచ్చే సమస్యకమిటి? అన్న విషయంకూడా వీరి పరిశీలనలో భాగం

చాలామంది ఇల్లాండ్రు తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోడానికే ఉద్యోగాలు చేస్తున్నారు కొందరు తోడికార్మికుల స్నేహంవల్ల కుటుంబంలో కలిగే విసుగుదలను మరచి పోవడానికి 'మార్పు' కోసం ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలుకూడా కొందరున్నారు.

మహిళ-భార్య-కర్మచారిణి 'అనే పేరుతో ప్రచురించిన ఈ వివరాలతో తమ రెండు పృత్తులను సక్రమంగా నిర్వహించుకోడానికి స్త్రీల ప్రవర్తనలోను, వినయ విధేయతలు సంస్కారాలలోనూ అభివృద్ధికరమైన మార్పు కలిగిందనీ'గడవ దాటిపోయి సంపాదించడానికి వెనకాడే,స్త్రీలపట్ల వీరు విమర్శనా దృష్టితో చూస్తున్నారని పేర్కొన్నారు.

భర్తల విషయం ప్రస్తావిస్తూ ఈ నివేదిక, అలంకరణ, మరమ్మతులు మొదలైన సాంప్రదాయక పురుష విధులతోబాటు తమ భార్యలకు ఎక్కువగా సహకరిస్తున్నారు కొన్ని ఇండ్లలో బట్టలుతకడం, ఇండ్లు అలకడం పనులను పురుషులే చేస్తున్నారు. తమభార్యలు సాయంత్రం షోలకు పోయినప్పుడు పిల్లలను ఆడించుకొనే పనికూడా భర్తలే చేస్తున్నారని తెలుపుతున్నది.

భర్తలతో,బంధువులసహకారంవల్ల పిల్లల ఆరోగ్య రక్షణ లాలన పాలనలో ఏలాంటిలోపం జరగటంలేదని ఈ నివేదిక పేర్కొంటున్నది.

నానగెజెటెడ్ ఉద్యోగుల కోర్కెలు

ప్రభుత్వానికి పశ్చిమ కృష్ణా సంఘం విజ్ఞప్తి

—:(o):—

విజయవాడ, జనవరి 10

పశ్చిమ కృష్ణా జిల్లా నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం గత ఆదివారం శ్రీ ఎం. చంద్రమౌళి అధ్యక్షతను సమావేశమై, ఎన్.జి.ఓ. సంఘాన్ని గుర్తించినందుకు ప్రభు

రాజధానీ నగరంలో ప్రణాళికావారోత్సవం

—(o)—

సంక్రాంతి పర్వదినాన గవర్నర్ శ్రీ భీమ్‌సేన్‌సచార్‌చే ప్రారంభోత్సవం

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి12

భారత పంచవర్ష ప్రణాళికల అవశ్యకతను, ప్రయోజనాలను బహుళంగా ప్రజల్లో ప్రచారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రణాళికా వారోత్సవాలను భారీఎత్తున జరుపవలసిందని, రాష్ట్రాలను కోరింది. జనవరి 14 నుంచి 22 వరకు ఈ ఉత్సవాలు సమున్నతంగా జరపడానికి ఆంధ్ర రాజధానిలో ఏర్పాట్లు జరిగాయి.

తెలుగు మాగాణపు పెద్ద పండుగ అయిన సంక్రాంతినాడు సాయంత్రం సరిగ్గా 4-30 ఆంధ్ర గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ ఈ వారోత్సవాలను ప్రారంభిస్తారు

తరువాత సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమాలు జరుగుతాయి ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ఆంధ్రప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖలు పాల్గొంటాయి

జనవరి 15వ తేదీన "వ్యవసాయ మహోత్సవం" జరుగుతుంది భారత కృషికి సమాజ అంధ్రశాఖ ఈ సందర్భంలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె వెంకటరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరుపుతుంది

జనవరి 16వతేదీనరాజేంద్రనగర్ పంటాయతీసమితికి చెందిన నర్సింగి గ్రామంలో "సమాజ వికాసకేంద్ర మహోత్సవం" జరుగుతుంది అమరు తేదీ జరిగే "బాలల దినోత్సవం"లో పాఠశాలలు వివిధ బాలల కార్యక్రమాలు పాల్గొంటాయి

నగరాలలోని కార్మిక సంక్షేమ కేంద్రాలలో జనవరి 19న "పరిశ్రమలు-కార్మికుల దినోత్సవం" జరుగుతుంది. మరుచటి రోజు భారతీయ మహిళామండలి ఆధ్వర్యాన "మహిళా దినోత్సవం" జరుగుతుంది

ప్రత్యేక పోటీలు

ఎందర్భంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిషత్తు, అర్ట్స్ కాలేజీ "ఆంధ్ర వదన్సు" అధ్యయన సంస్థ అనంతర విద్యార్థులకు (పురుషులకు) స్వానరచనలో పోటీలు నిర్వహిస్తాయి, కళాశాల విద్యార్థినులకు స్వానరచనలో పోటీని నిర్వహిస్తారు.

ఇదేగా విశ్వవిద్యాలయ కళాశాలల్లో ప్రభుత్వ సమాచార, పౌరసంబంధాల శాఖవారు ఒక రన్నింగ్ కామెంటరీ నిర్వహిస్తారు,

నగరంలో వివిధ ప్రదేశాలలో ప్రణాళికపై రెండు నాటకాల ప్రదర్శన, తెలుగు బుర్రకథ కాలక్షేపాలు వుంటాయి

జనవరి 18వ తేదీన హిందీ ఉర్దూ కవుల ముషాయిరా, 20వ తేదీన తెలుగుకవి సమ్మేళనం జరపాలనికూడా కార్యకర్తలునన్నాహాలు చేస్తున్నారు.

సోషలిజం యువకులపాత్ర పార్టీ ప్రముఖుల గోష్ఠి

జనవరి 16 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు హైదరాబాదు పట్టణ ప్రజాస్వామిక యువజన సంఘం తరపున శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, సుల్తాన్ బజారులో "సోషలిజం - యువకుల పాత్ర" అనే విషయంపై విద్వత్ గోష్ఠి జరుగుతుంది సభకు శ్రీ డాక్టర్ కె. యమ్ జయనూర్యగారు అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు గోపాలరావు ఎక్బోటే మాజీమేని జనవవున్న్యు ధనికలాల్ మండల్, డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ వి. బి రాజులు ప్రసంగిస్తారు

పతితస్త్రీలపట్ల సంఘం దృక్పథంలో మార్పు

—(o)—

యువరాణి అస్రాముకరంజా వివరణ

హైదరాబాద్, జనవరి 11

పతితులైన స్త్రీల పట్ల సంఘం ఇంతవరకు ప్రదర్శించిన వైఖరిలో మార్పు వస్తున్నదనీ, ఈ అభాగ్యులపట్ల పూర్వపు అసహ్య భావానికి బదులు సానుభూతిని సంఘం వ్యక్తం చేస్తున్నదనీ యువరాణి అస్రాముకరంజా అన్నారు.

గత శనివారంనాడు నారీసుధార్ సంఘం వార్షిక సమావేశంలో అధ్యక్ష ప్రసంగంచేస్తూ ఆమె ఈ విధంగా అన్నారు.

శిష్టజీవనం విధానం నుంచి పతనమైన ఈ స్త్రీల సమస్యను ఇంతవరకు ఉపేక్ష చేయడం జరిగినదనీ, దేశ స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి ఈ స్త్రీల సమస్యకు ప్రాధాన్యత ఇవ్వబడినదనీ పతితులలో అధికసంఖ్యాకులు పరిస్థితుల ప్రాబల్యం ఫలితంగానే పతనం కావడం జరిగినదన్న విషయం గుర్తించబడినదనీ ఆమె అన్నారు

ఆధునిక దృక్పథంతో ఈ పతిత స్త్రీలకు ఉపయోగకరమైన వృత్తులు చూపి గౌరవప్రదమైన జీవనవిధానం అవలంబించే అవకాశం కల్పించడానికి కృషి జరుగుతున్నదని ఆమె వివరించారు

ఈ పతిత స్త్రీల సముద్ధరణ కృషిలో సాంఘిక సేవా కార్యకర్తల కృషిని ఆమె ప్రశంసించి, ఈ కృషి సఫలం కాగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు

శ్రీమతి లలితా సచార్ నారీ సుధార్ సంఘకృషిని ప్రశంసించారు అంబర్ చరఖాపై నూలుపడకడంలో ప్రావీణ్యం పొందినవారికి బహుమతులు యివ్వబడ్డాయి.

శ్రీ వి జి పన్వాల్కర్ వందన సమర్పణతో కార్యక్రమంముగిసింది

ఆర్థిక సహాయానికై ప్రభుత్వానికి విజ్ఞప్తి

సమితి గౌరవ కార్యదర్శి శ్రీమతి ప్రేమ లలితా గుప్త ప్రసంగిస్తూ ఈ సంస్థకు సాలీనా 12 వేల చొప్పున గ్రాంటును మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఇప్పటివరకు తాము ఎంత కృషి చేసినా అసలు సమస్యలో కొంతభాగాన్ని కూడా పరిష్కరించలేకపోయామని ఆర్థిక వనరులు తక్కువగా ఉండటమే దీనికి కారణమనీ అన్నారు. సుఖరోగాలను గురించిన విద్యా కార్యక్రమాలను అమలు చెయ్యడానికికూడా గ్రాంటు కావాలని తాము ప్రభుత్వాన్ని కోరామని ఆమె అన్నారు

1959-60 సంవత్సరంలో నారీ సదన్‌లో 87 మంది చేరారనీ, వీరిలో 20 మంది మామూలుగా విడుదల కాగా నలుగురు తప్పించుకుని పోయారనీ శ్రీమతి గుప్త అన్నారు విడుదలయిన వారిలో ఒకామెకు వివాహంఅయినదనీ, 5మందిని సంరక్షకగృహాలకు, ఒకరినివిశ్రాంతి కేంద్రానికి, ఒకరిని ఉద్యోగానికి పంపడం జరిగినదనీ, మరో 12 మందిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందనీ శ్రీమతి గుప్త వివరించారు.

సదన్‌లో ప్రార్థనలు, ఇంటిపనులు నేత, కుట్టుపనులలో శిక్షణ, హిందీ బోధనలోశిక్షణ తెలుగుగణితబోధన మొదలగు కార్యకలాపాలు అమలు జరుగుతున్నాయని ఆమె వివరించారు సుమారు 230 రూపాయల విలువగల గుడ్డను వారు నేశారనీ కుట్టుపని విభాగం 206 రూపాయలు ఆర్జించినదనీ ఆమె వివరించారు జాతీయ ఉత్సవాలన్నింటిని యథావిధిగా సదనంలో పాటించబడతాయని ఆమె అన్నారు

ఈ సదన్‌కు రోటరీక్లబ్బు లయన్స్ క్లబ్బులు చేస్తున్న సహాయానికి ఆమె కృతజ్ఞతతెల్పి, ప్రజలు కూడా ముందుకువచ్చి ఇతోధికంగా సహాయం చెయ్యాలని అభ్యర్థించారు.

బెల్జియం ప్రతిష్టంభనను తొలగించడానికి చర్యలు

సోషలిస్టు ప్రతిపక్షంతో ప్రభుత్వం రాజీకి రావాలని సూచన

బ్రస్సెల్సు, జనవరి 10

బెల్జియంలో జరుగుతున్నసమ్మెలో ఈవేళ మరికొన్ని హింసాచారాలు జరిగాయి. మరికొన్ని పైనికదళాలు పరిస్థితిని అదుపు చేయడానికి బయలేరాయి

బెల్జియం పార్లమెంటులో "పొదుపు చర్యల" మీద జరుగుతున్న చర్చలు ఈవేళకూడా సాగాయి.

తలనెరిసిన వృద్ధ సోషలిస్టునాయకుడు శ్రీ అబిల్లి వాన్ ఏకర్ ఈవేళ పార్లమెంటులో ప్రసంగిస్తూ ఉద్రిక్తతను తగ్గించడానికి, ప్రతిష్టంభనను తొలగించడానికి ఒక క్రొత్తసూచన చేశారు ప్రభుత్వం, సోషలిస్టు ప్రతిపక్షంతో కలిసిపోయి ప్రతిష్టంభనను సమాప్తం చేయడానికి పూనుకోవాలని ఆయన సూచన

ప్రభుత్వం ప్రతిపాదించిన పరిష్కారంకాక మరో పరిష్కారమార్గం సాధ్యమేనని తాను అభిప్రాయ పడుతున్నాననీ, సమ్మె కల్పించిన మరికొన్నాళ్ళు ఇదేవిధంగా కొనసాగినట్లయితే ఇక సమస్యా పరిష్కారం అసాధ్యమౌతుందని ఆయనఅన్నారు.

వీడ్కోలు; స్వాగతం

బాపట్ల, జనవరి 11

బాపట్ల తాలూకా నాన్‌బ్లాక్ ప్రాంతపు పంచాయతీ అధికారి శ్రీ పి గోపాలకృష్ణయ్యను నెల్లూరు జిల్లా దర్శి తాలూకా పంచాయతీ విస్తరణాధికారిగా బదిలీ చేసిన సందర్భంలో ఆయన గౌరవార్థం, ఆయన స్థానానికి వచ్చిన శ్రీ జి. సాంబశివరావు గౌరవార్థం ఇక్కడ విందు జరిగింది.

అబిడ్సు భూగర్భ మార్గం

హైదరాబాదు జనవరి 11

రాజధాని నగరంలో రాకపోకల రద్దీతగ్గించి బాటసారుల ప్రమాదాలు నివారించే కార్యక్రమంలో భాగంగా అబిడ్సులో కార్పొరేషనువారు తలపెట్టిన భూగర్భమార్గాన్ని బస్సు హాటలు దగ్గరలో నిర్మించడానికి ఏర్పాటైంది

ప్రయోగాత్మకంగా నిర్మించే ఈ భూగర్భ మార్గం ప్రయోజనకరమని తలితే యితరప్రయాణపద్ధతి కంటాలలోగూడ యిలాంటి భూగర్భమార్గాలు నగరంలో పెక్కు చోట్ల నిర్మిస్తారు

అబిడ్సులో నిర్మించే భూగర్భ మార్గం పరిసరాలలోని పాఠశాలల్లో 15 వేలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు రద్దీ జాస్తీగా ఉండే వేళలో ప్రమాదాలు జరుగకుండాను, విద్యార్థులకు రోడ్డు దాటటంలో అలస్యము జరుగకుండా ఉండేందుకు కార్పొరేషన్‌వారు యీ భూగర్భ మార్గ నిర్మాణానికి పూనుకుంటున్నారు

వ్యాపారసరళి

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

(ఫోన్ 4255)

100 కిలోగ్రాముల తూకంలో

బుధవారం 11-1-1961

సన్న బియ్యం	68 00	74.00
సన్నబియ్యం కొ॥	58-00	56 50
ముతక బి॥	49-00	49.50
19 నెంబరు బి॥	52.00	55.50
24 నెం బి॥	66 00	67-00
యస్.కె.కె బి॥	62-50	65 00
కుసుమ బి॥	59.00	59-50
కె 12 బి॥	59-00	61-00
తెల్ల జొన్నలు	41-00	46 00
చప్టీ జొన్నలు	33-00	36 50
పచ్చ జొ॥	32.00	34.00
పసుపు	100 00	107-00
కందులు	39-00	42-75
ఎర్ర కందులు	33 00	35.50
పెసలు	48 00	51.00
మినుములు	46 00	49 50
సెనగలు	49-50	52.50
బెల్లం	30-00	43-00
మిర్చి	100-00	165-00
చింతపండు	40-00	81-00
(కొత్తది)	76.00	90-00
ఉల్లిగడ్డ	30.00	26-25
గోధుమ	61-25	67-00
కుసుమలు	61-00	66-00
నువ్వులు	130-00	144-00
అముదాలు	63-50	65-50
పత్తిగింజలు	36-00	37-50
నూనె 10 కి.గ్రా	—	19-12
పెద్ద కందిపప్పు	57-00	63-00
చిన్నకందిపప్పు	49-00	52-00
మినప పప్పు	65-00	66-00
పెసరపప్పు	63-00	65-00
పెసర పప్పు	56 00	57-00
శిరెనెగ పప్పు	51-00	52-00
లంకపప్పు	84-00	87-00
దోయాలు	65-50	105-00
ఇలాచికాయ	64 00	66-00

దెబ్బవ భూమయ్య నారాయణ

(ఫోన్ 5260)

వెండి బంగారం నగలవర్తకులు

సిద్దంబర్ బజార్

తేజాపు బంగారం	137-25
కిసాన్ మార్కు బిళ్ళ	137 50
వెండి పండ తులాలు	232-00
,, తు 1 కి	2-64
పసరసు	90-00

బొంబాయి మార్కెట్టు

సా॥ 5-30 ముగింపు ధరలు

బొంబాయి, జనవరి 11

వెండి (రెడి)	200-80
వాయిదా	201-10
బంగారం (రెడి)	117-45
వాయిదా	117 65
నవరసు	90-50

పత్తి రెడి (క్వింటల్‌ధర)

బెంగాల్‌దేశీరు	188 00 210 50
ఈజిప్టు	191-00 203-70
ధోలైరా	219-00 231-70
జరిల్లా	231-00 272-99
విజయాబ్రోచ్	245-00 301-00

విదేశీ

కార్పాక్	ఫిబ్రవరి మార్చి	1800 00 2150-00
అమెరికా		1220 00 1250-00
,, (గుడ్‌మిడ్లింగ్స్)		1260-00 1270-00

నూనెగింజలు, (వాయిదా)

అముదాలు (మే)	176 25
వేరుసెనగ (ఫిబ్రవరి)	218 75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	91-55
అవిశె (మే)	85-22

నూనె గింజలు (రెడీ)

వేరుసెనగ (నిజాం)	45-75
,, పెద్దవి	45-25
కోర మాండల్	47-25
అవిశె (పెద్దవి)	57-25
(చిన్నవి)	36-00
అముదాలు (మద్రాసు)	34-75
(పెద్దవి)	33-75
వేరుశెనగ నూనె,, (రెడీ)	19-90
వేరుసెనగనూనె( )	—
అవిసెనూనె (రెడీ)	18-20
ఆముదం మొదటి పట్టు	15-50
రెండవ రకం	15-20
కొబ్బరి నూనె	28 25
కర్పూరం (రెడీ)	19-50
లవంగాలు (,,)	255-00
మిరియాలు (,,)	221-00
పాదరసం (,,)	2450-00

ఖనిజాలు (రెడీ)

రాగి (తుక్కు)	200-00
సీసం	68-00
తుత్తునాగం	166-00
తగరం	144-50
నూలు	119-75

అర్టిసిల్క్ (రెడీ)

150	డి ఇటలీ	13-50
120	,,	13-23
150	డి జపాను	15-43
120	,,	13-23

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ

14-1-1961న ఉదయం **10-30** కు విడుదల!

ఎన్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణం

నటీనటులు: ఎన్. టి. రామారావు, కాంతారావు, సరోజాదేవి, గుమ్మడి, హరనాథ్, నాగయ్య.

నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు

కమల్-హైదరాబాద్

శని, ఆదివారాలలో 4 ఆటలు: 10-30, 2-00, 5-45, 9-30.

తదుపరి మార్పు: రాజేశ్వర్-సికిందరాబాద్

అశోక్-నిజామాబాద్

ఇంకా: రాజరాజేశ్వరి సుందర్ హనుమాన్

వరంగల్ ఖమ్మం రాయచూర్

లలో కూడా విడుదల చేయబడుతోంది.

ఈస్ట్ ఇండియా రిలీజ్ --

నేడే, 2-45 కు మ్యాటినీతో విడుదల!

ఎ.వి.ఎమ్. వారి సరిక్రొత్త సాంఘికం

*** బిందియా ***

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

ఎడ్వాన్సు బుకింగు ఉన్నతతరగతులకు పగలు 10-00, 1-00 గంటల మధ్య, తిరిగి మామూలు ఆటల సమయాలలోను గలదు.

స్టేట్-బెరంగాబాద్ దీపక్-లాతూర్ లక్ష్మి-నాందేడ్

నేడు మధ్యాహ్నం **2-15** గంటలకు బ్రహ్మాండమైన విడుదల

రాజగీతం నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, జగ్గయ్య, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, రాజసులోచన

దీపక్ మహల్-హైదరాబాదు * ప్యారడైజ్-సికిందరాబాదు * శ్రీనివాస్-వరంగల్

దీపక్‌లో శుక్రవారము నుంచి ఆదివారము వరకు ఉదయం 10-30 గంటలకు ఆటగలదు. — ఆటల సమయములు: 2-15, 6-0, 9-30 — ప్యారడైజ్ ప్రవేశ రుసుములు: రు. 2-50; 2-00; 1-50; 1-00; 0-50

Printed by K. R. Pattabhiram, B.A., at the "Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad published by K. R. Nandagopal, L.M.K.K. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.